

# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 178 పేజీలు : 8 వెల : రూ.2/- శుక్రవారం 24 జులై 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 23:** నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన భారీ నిరసనల నేపథ్యంలో ప్రధాని మోదీ ఎట్టకేలకు స్పందించారు. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. పేపర్ లీక్ ఘటనల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా మిగతా 2లో.

## నేడు దేశవ్యాప్త ఆందోళనలు

- కాక్రోచ్ జనతా పార్టీ పిలుపు
- శాంతియుతంగా నిరసనలు తెలపాలని సూచన



**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 23:** నీట్ పేపర్ లీక్‌కు కేంద్రం బాధ్యత వహించాలంటూ ఉద్యమిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) 24న శుక్రవారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మిగతా 2లో.

## కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

గతంలో లీక్ అయితే కాంగ్రెస్ నేతలు రాజీనామా చేశారా

టెన్త్ లీకేజీలో రేవంత్ రెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదు

కేంద్రమంత్రి మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు




**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 23:** జంతర్ మంతర్‌లో జరుగుతున్న విద్యార్థుల ఆందోళనలు పట్టుకుని కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ప్రజాస్వామ్య మిగతా 2లో.

## గొడ్డలి పార్టీ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- వివాదాలు సృష్టించడమే గొడ్డలి పార్టీ నైజం
- క్షేత్రస్థాయిలో కూటమి విజయాలను ప్రజలకు తెలపాలి
- అధికారులతో సమన్వయం చేసుకుంటూ పోవాలి
- కేబినేట్ భేటీలో మంత్రులకు సిఎం చంద్రబాబు క్లాస్




**అమరావతి,మన జనప్రగతి జూలై 23:** గొడ్డలి పార్టీ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మంత్రులకు ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. క్యాబినెట్ భేటీలో అజెండా అంశాలు ముగిశాక తాజా పరిస్థితులపై ఆయన మాట్లాడారు. మెగా డీఎస్సీని దిల్లీ ఆందోళనలతో ముడిపెట్టడానికి వైకాపా ప్రయత్నిస్తోందని సీఎం దృష్టికి మంత్రులు తీసుకెళ్లారు. వివాదాలు సృష్టించడమే గొడ్డలి పార్టీ నైజమని చంద్రబాబు మండిపడ్డారు. అనంతరం మరికొన్ని అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో ఇన్‌ఛార్జ్ మిగతా 2లో.



## పార్లమెంటులో ప్రతిష్టంభన

- నీట్ లీకేజీపై చర్చపై కుదరని ఏకాభిప్రాయం
- ధర్మేంద్ర రాజీనామా చేయాల్సిందేనని పట్టు
- విపక్షాల పట్టుతో పార్లమెంట్ నేటికి వాయిదా
- పార్లమెంట్ వెలుపల పరస్పర నినాదాలు

**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 23:** పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. గురువారం ప్రారంభమైన రెండు నిముషాలకే ఉభయసభలు తొలుత మిగతా 2లో.

## గోదావరి పుష్కరాలకు రూ.50 కోట్లు మంజూరు

- కొత్తగా నేతన్నల సేవలో పథకం అమలు
- చేనేత కుటుంబాలకు ఏటా రూ.25వేల ఆర్థికసాయం
- భీమవరంలో తొలి మహిళా ప్రైవేట్ వర్సిటీ ఏర్పాటు
- మార్క్‌ఫెడ్‌కు రూ.300 కోట్ల రుణానికి ప్రభుత్వం గ్యారంటీ
- భోగాపురం విమానాశ్రయం పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చ
- కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి




2లో

## విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

- నాణ్యతలో రాజీపడకుండా సరఫరా
- క్యూర్ పరిధిలో మంచినీటి ప్రణాళికలు
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 23:** యూనిఫాంలు పంపిణీ చేసిన తర్వాత వాటి నాణ్యత, సైజు ఇతర అంశాలపై ప్రతి విద్యార్థి నుంచి వాట్సాప్ ద్వారా అభిప్రాయ సేకరణ (ఫీడ్ బ్యాక్) తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా వచ్చే ఏడాది పంపిణీ, వాటి రంగులు ఇతర అంశాలపై నిర్ణయం తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు యూనిఫాంల అందజేతపై మిగతా 2లో.



## శరవేగంగా రాజధాని అమరావతి నిర్మాణం

అభివృద్ధికి రైతుల త్యాగమే కారణం

మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

**అమరావతి,మన జనప్రగతి జూలై 23:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా సాగుతోందని ఏపీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గురువారం అమరావతి వేదికగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాజధాని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధికి రైతుల త్యాగమే కారణమని పేర్కొన్నారు. భూములు ఇచ్చిన రైతుల త్యాగాలతోనే అమరావతి నిర్మాణం ఇంత పెద్దఎత్తున జరుగుతోందని వెల్లడించారు. జగన్ హయాంలో అసెంబ్లీలో 30 వేల ఎకరాలకు తక్కువ కాకుండా రాజధాని ఉండాలని మద్దతు ఇచ్చారని తెలిపారు. ఆ తర్వాత మిగతా 2లో.




## పోలీస్ వ్యవస్థ మరింత ఆధునికంగా మారాలి

- మారుతున్న కాలానుగుణంగా విధానాలు మార్చుకోవాలి
- ఫ్యూచర్ పోలీసింగ్ కాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు

**అమరావతి,మన జనప్రగతి జూలై 23:** ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు వ్యవస్థ మరింత ఆధునికంగా మారాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ పోలీస్ రిట్రీట్-2026 ఫ్యూచర్ పోలీసింగ్ కాన్ఫరెన్స్‌కు హాజరైన సీఎం చంద్రబాబు, మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసులు కూడా తమ విధానాలను మార్చుకోవాలని సూచించారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం నేరాల తీరు పూర్తిగా మారిపోయిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా కొందరు సమాజంలో అశాంతిని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి వాటిపై పోలీసులు అప్రమత్తంగా ఉండి వేగంగా స్పందించాలని మిగతా 2లో.

## 24 గంటల్లోనే స్వామి విగ్రహం కేసు ఛేదన

- తిరుపతి జిల్లా పోలీసులకు మంత్రి అభినందన



**అమరావతి,మన జనప్రగతి జూలై 23:** తిరుమలలోని ఆంజనేయస్వామి విగ్రహ అపహరణ కేసును 24 గంటల్లోనే ఛేదించిన తిరుపతి జిల్లా పోలీసులను ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అభినందించారు. వేగవంతమైన దర్యాప్తుతో నిందితుడిని అదుపులోకి తీసుకుని, అపహరించిన విగ్రహాన్ని స్వాధీనం చేసుకోవడం పోలీసుల సమర్థతకు నిదర్శనమని ప్రశంసించారు. తిరుమల వంటి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాల్లో భద్రతా వ్యవస్థ మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని మిగతా 2లో.

# కాంగ్రెస్, కమ్యూనిస్టుల జంతర్ మంతర్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

బద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలను కూల్చాలని చూస్తున్నారంటూ ప్రతిపక్ష పార్టీలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పేపర్లు లీక్ అయినప్పుడు కాంగ్రెస్‌లోని నేతలు ఏ రోజైన రాజీనామా చేశారా? అని ఆ పార్టీ నేతలను నిలదీశారు. యూపీఏ హయాంలో ప్రశ్న పత్రాలు లీక్ అయ్యాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ఆ పార్టీ నేతలకు కేంద్ర మంత్రి ఈ సందర్భంగా సూచించారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్‌తోపాటు రాష్ట్రాల్లో జరుగుతున్న సంఘటనలు దురదృష్టకరమని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సంఘటనలు రాజకీయ ప్రేరేపితమైనవని అభివర్ణించారు. గురువారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. గతంలో షాహీన్‌బాగ్‌లో ఆందోళనలు చేసిన నిరసనకారులు దీని వెనుక ఉన్నట్లు అనిపిస్తుందని అన్నారు. నీట్ పేపర్ లీక్ చేసిన వారిని అరెస్ట్ చేసి కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందని తెలిపారు. విద్యార్థులకు నష్టం జరగ వద్దని మరోసారి నీట్ పరీక్షను నిర్వహించామని వివరించారు.

పేపర్ లీక్‌పై 2024 చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్రాన్ని ప్రశ్నించే హక్కు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఉందా? అని బల్లగుద్దీ ప్రశ్నించారు. ఏ ముఖం పెట్టుకొని ప్రధాని ఇంటి ముందు ధర్నా చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫాస్ట్ ట్రాక్ ద్వారా చట్టాన్ని మరింత కఠినం చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పదో తరగతి పేపర్ లీక్ అయిందని అన్నారు. మరి ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా ఎందుకు చేయలేదని ఆ పార్టీ నేతలను ఆయన నిలదీశారు. చలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహించే సత్తా మీకు ఎక్కడిదంటూ తెలంగాణలోని అధికార పార్టీ నేతల తీరును ఆయన ఎండగట్టారు. విద్యార్థులపై ప్రేమ లేదంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు.

# గొడ్డలి పార్టీ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి, కలెక్టర్ కలిసి పనిచేస్తే మెజారిటీ సమస్యలు పరిష్కారమవుతాయని చంద్రబాబు అన్నారు. మంగళగిరిలో ఇళ్ల పట్టాల పంపిణీకి మంత్రి లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని కొనియాడారు. ప్రతి లబ్దిదారుడికి స్వయంగా ఇళ్ల పట్టా ఇచ్చారన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అన్ని చోట్లా సమన్వయంతో ఈ తరహా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. శాఖాపరంగా ఉన్న సమస్యల పరిష్కారానికి మంత్రులే బాధ్యత తీసుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయాలపై మంత్రులు ప్రెస్‌మీట్‌లు పెట్టి చేతులు దులుపుకొన్నారని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే విషయంలో వెనుకబడ్డారన్నారు. పలాసలో రోడ్డు ప్రమాద ఘటన, తిరుపతిలో ఆంజనేయస్వామి విగ్రహం చోరీ నిందితుల్ని సీసీ టీవీ ఫుటేజ్‌ల ద్వారా పట్టించిన తీరును మంత్రులకు సీఎం వివరించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఈసారి క్లిష్ట పరిస్థితులు రావొచ్చని సీఎం అన్నారు. తాగునీటికి తీవ్ర సమస్య ఎదురు కావొచ్చని చెప్పారు. ఈ పరిస్థితుల్లో కృష్ణా, గుంటూరు డెల్టాలో వరిసాగు చేయకుండా రైతులను మంత్రులు చైతన్యపరచాలన్నారు. వర్షాభావ పరిస్థితులపై రైతులకు అర్థమయ్యేలా వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గోదావరి-బనకచర్ల అనుసంధానానికి కేంద్రం సహకారం ఉంటుందని వివరించారు. త్వరలోనే మదనపల్లెలో ఉద్యాన హబ్‌ను ప్రారంభిస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. ఆగస్ట్ మొదటి వారంలో ఉత్తరాంధ్రలో భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవం.. చివరి వారంలో రాయలసీమలో ఉద్యాన హబ్ ప్రారంభం ఉంటుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర ఆశలకు రెక్కలు కల్పించామని.. ఇక ఆ ప్రాంతంలో వెనుకబాటుతనం ఉండరాదన్నారు. రెండో త్రైమాసికంలో అడుగుపెట్టినందున శాఖల వారీగా సమీక్షలు చేసుకోవాలని మంత్రులకు సీఎం సూచించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై దృష్టిసారించాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 3,120 పోస్టుల భర్తీకి సంబంధించి కేబినెట్ ఆమోదం కోసం వచ్చిన ప్రతిపాదనను మరోసారి అధ్యయనం చేయాలని ఆదేశించారు. అవసరమైన ఉద్యోగాలు కోసం మరోసారి అధ్యయనం చేసి ప్రతిపాదనలు పంపాలని కోరారు. మంత్రులు తమ శాఖల పనితీరుపై మరింత దృష్టి సారించాలని సీఎం సూచించారు. చాలా అంశాల్లో మంత్రులు వెనుకబడిపోతున్నారని సీఎం అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించిన తర్వాత, ఆ అంశంపై ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకుని ప్రజలకు వివరించాలని ఆదేశించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, కలెక్టర్ కలిసి పనిచేస్తే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, ఇద్దరూ కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక మండలిలో ఆమోదం పొందిన ప్రాజెక్టులను జిల్లా స్థాయిలో సమీక్షించాలని సీఎం ఆదేశించారు. అలాగే ప్లానింగ్ బోర్డు సమావేశాలను తరచూ నిర్వహిస్తూ, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా సమీక్షలు చేయాలని సూచించారు. 'మీ శాఖల్లో ఉన్న సమస్యలను మీరే పరిష్కరించే విధంగా చొరవ చూపాలి. రెండేళ్ల ప్రభుత్వ విజయాలపై మంత్రులు మీడియా సమావేశాలు నిర్వహించినప్పటికీ, వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లలేకపోయారు' అని చెప్పుకొచ్చారు. పలాసలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కుమారుడికి సంబంధించిన ఘటన, తిరుపతిలో ఆంజనేయస్వామి విగ్రహం చోరీ కేసుల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా నిందితులు దొరికిపోయారని ముఖ్యమంత్రి చెప్పారు. డీఎస్సీ పరీక్షల అంశంలో ప్రతిపక్షం చేసిన ఆరోపణలను ప్రజలు నమ్మలేదని, కోర్టులోనూ వారికి అనుకూల ఫలితం రాలేదని వ్యాఖ్యానించారు. ఈ అంశాన్ని ఢిల్లీలో జరిగిన నీట్ ఉద్యమంతో ముడిపెట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇలాంటి అంశాల్లో మంత్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

# గోదావరి పుష్కరాలకు రూ.50 కోట్లు మంజూరు

**అమరావతి,మన జనప్రగతి జూలై 23:** గోదావరి పుష్కరాల సమర్థ నిర్వహణకు రూ.50 కోట్లు మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'నేతన్నల సేవలో' పథకం అమలుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని చెప్పారు. ఈ పథకం కింద చేనేత కుటుంబాలకు ఏటా రూ.25వేల ఆర్థికసాయం అందించనున్నట్లు వివరించారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలను మీడియాకు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో మొదటి ప్రైవేటు మహిళా యూనివర్సిటీ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భీమవరంలో విష్ణు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ పేరిట దీన్ని ఏర్పాటు చేయనున్నారు. శ్రీకాకుళంలో బ్రహ్మకుమారీస్ సంస్థకు మున్సిపల్ స్థలం లీజు కొనసాగింపునకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది. అగ్నిమాపక సేవల విస్తరణ పనులకు ఆమోదముద్ర వేసింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు సెంట్రల్ బ్యాంక్ నుంచి రూ.300 కోట్ల రుణానికి ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని పార్థసారథి తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సుమారు మూడు గంటలపాటు సమావేశం కొనసాగింది. భోగాపురం విమానాశ్రయం పనుల పురోగతిపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. అలాగే రెండో దశలో 3,168 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అంశంపై మరింత అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఈ అంశాన్ని మంత్రివర్గ ఉపసంఘం పరిశీలించి, తదుపరి కేబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. చేనేత కార్మికులకు 'నేతన్న భరోసా' కింద రూ.25 వేలు చొప్పున ఆర్థికసాయం అందించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 50 ఏళ్లలోపు ఉన్న వారికి బీపీఎల్ నేతలకు సంవత్సరానికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. వెదుళ్లపల్లిలో వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ఏపీ కేబినెట్ నుంచి ఆమోదం లభించింది. ఏపీ మార్క్‌ఫెడ్‌కు సెంట్రల్ బ్యాంక్ నుంచి రూ.300 కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారంటీ ఇవ్వడం వంటి అంశాలకు మంత్రివర్గం నుంచి ఆమోదం లభించింది. విష్ణు ఉమెన్స్ యూనివర్సిటీ, చలపతి యూనివర్సిటీలను ప్రైవేట్ యూనివర్సిటీల జాబితాలో చేర్చే ఆర్డినెన్స్‌పై కూడా మంత్రివర్గం చర్చించింది. అలాగే నేరడి బ్యారేజ్ నిర్మాణానికి రూ.641.10 కోట్ల పరిపాలనా అనుమతుల మంజూరుపై చర్చ జరిగింది. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-2 పనుల అంచనా వ్యయాన్ని రూ.241.20 కోట్ల నుంచి రూ.312 కోట్లకు పెంచేందుకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. కేబినెట్ సమావేశంలో ఎల్‌నినోను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఎలినోవా పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని చెప్పారు. తాగునీటి సరఫరా, పశువులకు మేతపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రులు, అధికారులకు సూచించారు. మెగా డీఎస్సీ అంశాన్ని ఢిల్లీలో జరుగుతున్న ఆందోళనలతో ముడిపెట్టి వైసీపీ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించారు. లేని వివాదాలను సృష్టించే ప్రయత్నాలు జరుగుతాయని, అలాంటి చర్యలపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పొగాకు ధరల అంశాన్ని సమావేశంలో మంత్రులు ప్రస్తావించారు. ఈ అంశాన్ని వివాదాస్పదం చేసేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తోందని మంత్రులు చెప్పగా.. వాళ్లకు ఎందుకు అవకాశం ఇవ్వాలని సీఎం ప్రశ్నించారు. ప్రభుత్వం పొగాకు రైతుల కోసం తీసుకున్న చర్యలను ప్రజలకు ముందుగానే వివరించాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు ముందే తెలియజేస్తే ప్రతిపక్షానికి అవకాశం ఉండదని, ప్రో-యాక్టివ్‌గా మంత్రులు ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాలు, పోలవరం ప్రాజెక్టు ప్రారంభోత్సవాన్ని ఒకే రోజు నిర్వహించే అంశంపై కేబినెట్‌లో చర్చ జరిగింది. పోలవరం ప్రాజెక్టు వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. పోలవరం ప్రారంభోత్సవం, గోదావరి పుష్కరాల ప్రారంభ కార్యక్రమాలను విడివిడిగా నిర్వహిస్తే బాగుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు సమావేశంలో చెప్పినట్లు సమాచారం.

# శరవేగంగా రాజధాని అమరావతి నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

మూడు రాజధానుల పేరుతో ప్రజల్లో అయోమయం సృష్టించారని ఆగ్రహించారు.

ఈ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని జగన్ వచ్చి చూడాలని హితవు పలికారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా అమరావతి మారుతుందని చెప్పుకొచ్చారు.

ఎస్ఆర్ఎం, విట్, బిట్స్ పిలానీ వంటి ప్రముఖ విద్యాసంస్థలు ఇక్కడకు వస్తున్నాయని వెల్లడించారు.

త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్శిటీ, కళాశాల కూడా రాబోతున్నాయని చెప్పుకొచ్చారు.

రైల్వేస్టేషన్, ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, టెక్, సాఫ్ట్‌వేర్ రంగానికి సంబంధించిన నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# 24 గంటల్లోనే స్వామి విగ్రహం కేసు ఛేదన

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఆనం పేర్కొన్నారు. తిరుమలతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల వద్ద భద్రతా ఏర్పాట్లను పటిష్ఠం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఆలయాల్లో సీసీటీవీ నిఘా, భద్రతా సిబ్బంది పర్యవేక్షణ, ఆధునిక భద్రతా చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

విగ్రహాలు, ఆలయ ఆస్తులపై దుశ్చర్యలకు పాల్పడే వారిపై ప్రభుత్వం కఠిన వైఖరి అవలంబి స్తుందని మంత్రి స్పష్టం చేశారు. భక్తుల విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ఫాస్ట్-ట్రాక్ కోర్టు

(మొదటి పేజీ తరువాయి)

చూసేందుకు ఫాస్ట్-ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఈ విషయంలో అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అలాగే మన యువత భవిష్యత్తుకు హాని కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని పేర్కొన్నారు. 'మన యువత సంక్షేమం, వారి భవిష్యత్తు కంటే.. ఏదీ ముఖ్యం కాదు!

పేపర్ లీకేజీల్లో ప్రమేయం ఉన్నవారికి త్వరితగతిన కఠిన శిక్షలు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. దీనికి సంబంధించి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాను. విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు మేము తీసుకుంటున్న వరుస చర్యల్లో ఇది భాగం. యువత భవిష్యత్తును దెబ్బతీసేందుకు ప్రయత్నించే వారిని వదిలిపెట్టేది లేదు' అని ప్రధాని చెప్పారు.

# నేడు దేశవ్యాప్త ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చింది. ఇటీవలి జంతర్‌మంతర్-పార్లమెంటు ర్యాలీ సందర్భంగా యువతపై పోలీసుల కర్కశత్వాన్ని వ్యతిరేకిస్తూ ఈ నిరసనకు పిలుపునిచ్చినట్టు తెలిపింది. ఈ కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు, ఇతర ఏర్పాట్లకు సిద్ధం కావాలని యువతను కోరింది. శాంతియుతంగానే నిరసనలు ఉండాలని కూడా సూచించింది. పేపర్ లీక్ అంశంపై చర్చకు తాము సిద్ధమని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ మరో నిరసన కార్యక్రమానికి సిద్ధం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిరసన కార్యక్రమానికి కావాల్సిన అనుమతులు పొందేందుకు, ఏర్పాట్లు చేసేందుకు విద్యార్థి సంఘాలు, యూత్ ఆర్గనైజేషన్లు కలిసి పనిచేయాలని సీజేపీ పిలుపునిచ్చింది. నీట్ పేపర్ లీక్ అంశంలో సీజేపీ డిమాండ్స్ గురించి ఈ నిరసనల్లో బహిరంగంగా చదవాలని పేర్కొంది. బాధితులకు సంఘీభావంగా ఇంక్విలాబ్ జిందాబాద్, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేయాలని కూడా సూచించింది. నిరసనల్లో కేవలం సానుకూల నినాదాలను మాత్రమే చేయాలని చెప్పింది. ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని పేర్కొంది. నిరసనకు అనుమతి ఉన్న ప్రాంతాలకే పరిమితం కావాలని, ట్రాఫిక్‌కు ఆటంకాలు లేకుండా చూసుకోవాలని సూచించింది. రెచ్చగొట్టే చర్యలకు స్పందించవద్దని కూడా పేర్కొంది. ఇక నీట్ ఉదంతంపై విచారణ కోసం కేంద్రం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఇదిలావుంటే సీజేపీ ఆందోళనల నేపథ్యంలో న్యూదిల్లీ ట్రేడర్స్ అసోసియేషన్ (ఎన్‌డీటీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆందోళనల తీవ్రత అధికంగా ఉన్న కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో గురువారం సాయంత్రం 6:30కే దుకాణాలు, కార్యాలయాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. అందుకు యజమానులు సహకరించాలని కోరింది. ఎన్‌డీటీఏ ఆదేశాలను ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఎక్స్‌లో పోస్టు చేశారు. సాయంత్రం 6:30 గంటలకే దుకాణాలు మూసేయమనడం, జంతర్‌మంతర్ వద్ద పోలీసులను మోహరించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై కేంద్రం మరోసారి బలప్రయోగం చేయాలని చూస్తోందని ఆరోపించారు.

# పార్లమెంటులో ప్రతిష్టంభన

(మొదటి పేజీ తరువాయి)

12గంటలకు వాయిదా పడ్డాయి. అనంతరం సమావేశమైనా సభలు సాగలేదు. ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేస్తేనే చర్చకు అంగీకరిస్తామని రాజ్యసభలో మల్లికార్జున ఖర్గే తెగేసి చెప్పారు. నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ వెలుపల విపక్షాలు, బిజెపిలు పరస్పర ఆందోళనలకు దిగారు. నిరసలనతో హోరెత్తించారు. కాంగ్రెస్ ఇండియా కూటమి ఒకవైపు, ఎన్‌డిఎ నేతలు మరో వైపు నిలబడి నినాదాలు చేశారు.

# విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో గురువారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల లు, వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు అందజేసే యూనిఫాంల నాణ్యతలో రాజీపడబోమని సీఎం తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నాటికి పిల్లలందరికీ యూనిఫాం అందజేయాల్సినదేనని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే సహించనని సీఎం హెచ్చరించారు. మహిళా సంఘాలు కుట్టు పని వేగవంతం చేసేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని సెర్ప్ సీఈవో దివ్యకు సీఎం సూచించారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థులకు యూనిఫాంల అందజేతలో అడ్డగోలుగా వ్యవహరించారని సీఎం విమర్శించారు. తాము వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని, నాణ్యమైన యూనిఫాంలు అందిస్తామని తెలిపారు. పేద పిల్లల కోసం పని చేస్తున్నామని అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. వచ్చే సంవత్సరం జూన్ 2వ తేదీ నాటికే విద్యార్థులకు యూనిఫాం అందేలా కార్యాచరణ రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్.శ్రీధర్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, ఆయా శాఖల అధికారులు బాల మాయా దేవి, షఫీ ఉల్లా, విజయేంద్ర బోయి, దివ్య పాల్గొన్నారు.

# పోలీస్ వ్యవస్థ మరింత ఆధునికంగా మారాలి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. పోలీస్ వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించాలని, సాంకేతికతను మరింత సమర్థంగా వినియోగించాలని చంద్రబాబు సూచించారు. 'ఇన్విజిబుల్ పోలీస్.. విజిబుల్ పోలీసింగ్' విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేలా పోలీసింగ్ ఉండాలని చెప్పారు. నేరాలను అరికట్టడమే కాకుండా, నేరాలకు పాల్పడిన వారికి శిక్ష పడేలా చేయగలిగితే నేరాలు అదుపులోకి వస్తాయన్నారు. ప్రభుత్వంపై బురదజల్లేందుకు కొన్ని రాజకీయ పార్టీలు నేరాలకు కూడా వెనుకాడటం లేదని చంద్రబాబు అన్నారు. పాస్టర్ ప్రవీణ్ ఘటనలో జరిగిన దుష్ప్రచారాన్ని పోలీసులు సమర్థంగా తిప్పికొట్టారని గుర్తుచేశారు. రాష్ట్రంలో గంజాయి నియంత్రణలో కొంత పురోగతి సాధించినప్పటికీ, ఇంకా పూర్తిస్థాయిలో కట్టడి చేయాల్సిన అవసరం ఉందని సీఎం పేర్కొన్నారు. గంజాయి మత్తులో జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రౌడీయిజం, ఫ్యాక్షనిజాన్ని సమర్థంగా నియంత్రించామని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు మరింత ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని చంద్రబాబు సూచించారు.

మనజనప్రగతి

24- 07 - 2026

# ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**• హెలిప్యాడ్, సభా వేదిక, పీహెచ్‌సీ, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 23:**-ఈ నెల 25న ఆస్పరి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభం కానున్న 'సంజీవని' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు.గురువారం హెలిప్యాడ్, బహిరంగ సభా ప్రాంగణం, పార్కింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర ప్రాంతాలను పరిశీలించి, కార్యక్రమ నిర్వహణ, భద్రత, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు ఆధునిక వైద్య సేవలను మరింత చేరువ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నమోదు నుంచి వైద్య పరీక్షలు, నిపుణుల సలహా, ల్యాబ్, ఫార్మసీ, కౌన్సెలింగ్ వరకు సమగ్ర వైద్య సేవలు ఒకే వేదికపై అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పీహెచ్‌సీల్లో ప్రసూతి సేవలు, వ్యాక్సినేషన్, కుటుంబ సంక్షేమ సేవలకు అవసరమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తాగునీరు, పారిశుద్ధ్యం, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, విద్యుత్, కమ్యూనికేషన్, భద్రత, దిశా నిర్దేశక బోర్డులు తదితర ఏర్పాట్లను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేయాలని, ప్రతి శాఖ సమయపాలనతో బాధ్యతలు నిర్వర్తించి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, పత్తికొండ ఆర్డీవో ఓబులేసు, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డీఎంహెచ్‌వో డాక్టర్ కామేశ్వర ప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర్ రెడ్డి, డీపీవో భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**• బుజ్జమ్మ చొరవతో పైప్‌లైన్ పనులు**

**• పనులు పరిశీలించిన రామచంద్ర నాయుడు**



**దేవనకొండ మన జనప్రగతి జూలై 23:**- దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలోని చాకలి వీధిలో చాలా కాలంగా నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది.రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ చొరవతో కొత్త తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులు గురువారం ప్రారంభమయ్యాయి.ఈ పనులను దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు స్వయంగా పరిశీలించారు. పైప్‌లైన్ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, వేగంగా పూర్తి చేసి గ్రామ ప్రజలకు త్వరితగతిన స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆదోనిలో ఎస్ఎఫ్ఐ విద్యార్థిని విద్యార్థులు భారీ నిరసన ర్యాలీ




**ఆదోని మన జనప్రగతి జులై 23:**-కర్నూలు జిల్లా ఆదోనిలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థిని, విద్యార్థులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని , ఎన్.టి.ఏ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మిగనూరు టర్నింగ్ నుండి పోస్ట్ ఆఫీస్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు శాంతియుతంగా నిర్వహిస్తున్న నిరసన పై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం చాలా దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో యువత ఆగ్రహాన్ని ప్రభుత్వం చదివి చూడాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయంలో డీఐజీ వార్షిక తనిఖీలు



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 23:**- వార్షిక తనిఖీల్లో భాగంగా కర్నూలు రేంజ్ ఏపీఎస్పీ డీఐజీ ఉదయభాస్కర్ గురువారం సిద్ధవటం మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ పోలీస్ పటాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు పరేడ్ గ్రౌండ్‌లో నిర్మించనున్న పలు మౌలిక వసతుల శిలాఫలకాలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ ఉచిత టైలరింగ్ అండ్ ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే పోలీసులు క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా యూనిట్ వైద్యశాలతో పాటు పలు విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమంలో కమాండెంట్ ఆనందరెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు ప్రసాద్, రాజశేఖర్, వెంకటప్పతో పాటు పోలీస్ పటాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ వార్తను ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతి వంటి దినపత్రికల వార్తా శైలికి అనుగుణంగా, ప్రచురణకు సిద్ధంగా ఉండే విధంగా రూపొందించాను.

# విద్యార్థులకు అభయం..తల్లికి వందనం నిధుల విడుదల

**• రెండో ఏడాది ఆర్థిక సాయం తల్లుల ఖాతాల్లో జమ**

**• ఎన్నికల హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి**




**కడప మన జనప్రగతి జూలై 23:**-విద్యార్థుల ఉన్నత విద్య, ఉజ్వల భవిష్యత్తు లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా 'తల్లికి వందనం' పథకం రెండో ఏడాది నిధులను విడుదల చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.కడప నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆఫ్కాఫ్ చైర్మన్ రాంప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జబివుల్లాతో కలిసి గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కుటుంబంలో ఒక్క విద్యార్థికే లబ్ధి చేకూరేదని, దీంతో మిగిలిన పిల్లల చదువు తల్లిదండ్రులకు భారంగా మారేదన్నారు. ఆ పరిస్థితిని గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా అర్హులైన ప్రతి విద్యార్థికి 'తల్లికి వందనం' పథకం వర్తింపజేస్తామని ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేశారని తెలిపారు.ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 67,47,190 మంది విద్యార్థులకు, 42,70,802 మంది తల్లుల ఖాతాల్లో రూ.10,120 కోట్లకు పైగా జమ చేసినట్లు వెల్లడించారు. కడప జిల్లాలో 3,13,406 మంది విద్యార్థులకు, 1,93,590 మంది తల్లుల ఖాతాల్లో నిధులు జమయ్యాయని తెలిపారు. ఈ నిధుల విడుదలతో విద్యార్థుల కుటుంబాల్లో ఆనందం నెలకొందన్నారు.రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్లు ఖాళీ లేకుండా చేరికలు పెరగడం విద్యాశాఖ చేపట్టిన సంస్కరణలకు నిదర్శనమని అన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు డా. నజిముద్దీన్, అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్ పాల్గొన్నారు.

# విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రారంభమైన నేషనల్ మిషన్ ఆన్ లైబ్రరీస్ సామర్థ్య పెంపుదల కార్యక్రమం



**విశాఖపట్నం మన జనప్రగతి జూలై 23:**-భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ మిషన్ ఆన్ లైబ్రరీస్ (ఎన్ఎమ్ఎల్) ఆధ్వర్యంలో పబ్లిక్ లైబ్రరీ సిబ్బంది కోసం నిర్వహిస్తున్న 56వ సామర్థ్య పెంపుదల కార్యక్రమం, ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం సహకారంతో జులై 23, 2026న విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం జులై 27, 2026 వరకు కొనసాగుతుంది.ఈ సందర్భంగా నేషనల్ మిషన్ ఆన్ లైబ్రరీస్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీ దీపాంజన్ ఛటర్జీ మాట్లాడుతూ.. 2014లో ఏర్పాటు చేసిన ఎన్ఎమ్ఎల్, మోడల్ లైబ్రరీలు, పబ్లిక్ లైబ్రరీల సర్వేలు, సామర్థ్య పెంపుదల కార్యక్రమాలు మరియు ప్రస్తుతం 'ఇండియన్ కల్చర్ పోర్టల్'గా పిలువబడుతున్న 'నేషనల్ వర్చువల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా' వంటి కార్యక్రమాల ద్వారా పబ్లిక్ లైబ్రరీ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కు రెండు ఎన్ఎమ్ఎల్ మోడల్ లైబ్రరీలు మంజూరు అయ్యాయని, అందులో భాగంగా రాజమహేంద్రవరంలోని శ్రీ గౌతమి ప్రాంతీయ గ్రంథాలయానికి రూ.87.00 లక్షలు, అమరావతిలోని స్టేట్ సెంట్రల్ లైబ్రరీకి రూ.223.00 లక్షల మొత్తాన్ని మంజూరు చేసినట్లు వెల్లడించారు. పరిపాలనా, లాజిస్టిక్స్, ప్రణాళిక, బడ్జెట్ ప్రయోజనాల కోసం రాజా రామ్మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ నేషనల్ మిషన్ ఆన్ లైబ్రరీస్‌కు నోడల్ సంస్థగా వ్యవహరిస్తుందని తెలిపారు. తమ ప్రసంగంలో, ఏయూ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ మాట్లాడుతూ, సమకాలీన సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా పబ్లిక్ లైబ్రరీలను ఆధునీకరించాల్సిన అవసరాన్ని వివరించారు. కృత్రిమ మేధ సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ఆవిష్కరణలకు, మెరుగైన ప్రజా సేవల అందజేతకు కొత్త అవకాశాలను అందిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. అభ్యాస ప్రక్రియ, సమాజ భాగస్వామ్యం, నిరంతర విద్యకు కేంద్రాలుగా పబ్లిక్ లైబ్రరీల మారుతున్న పాత్రను అభినందించారు. డిజిటల్ యుగంలో పఠన సంస్కృతిని పెంపొందించాల్సిన, పౌరులను ప్రామాణికమైన సమాచారం వైపు నడిపించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గ్రంథాలయాల సంచాలకులు (డైరెక్టర్) ఎ. కృష్ణమోహన్ మాట్లాడుతూ.. వనరుల పరంగా ఆంధ్రప్రదేశ్‌లో అనేక పాత, సమృద్ధి కలిగిన గ్రంథాలయాలు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని పబ్లిక్ లైబ్రరీల అభ్యున్నతికి, పురోగతికి ఆర్థిక సాయం అందించినందుకు ఆయన ఆర్ఆర్ఆర్ఎల్ఎఫ్‌కి ధన్యవాదాలు తెలిపారు.నేషనల్ నాలెడ్జ్ కమిషన్ సిఫార్సు మేరకు మాజీ రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ 2014లో ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ లైబ్రరీస్ యొక్క ప్రధాన భాగాలలో ఈ 'కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్' ఒకటి. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ లైబ్రరీ నిపుణులు, అలాగే కొందరు పరిశోధక విద్యార్థులు మరియు విద్యార్థులు కలిపి దాదాపు 86 మంది ప్రతినిధులు ఈ శిక్షణకు హాజరవుతున్నారు.ఏయూ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ ధనరాజు వీరమల్లు అతిథులకు, ప్రతినిధులకు స్వాగతం పలికారు. ఇతర అతిథుల్లో నెహ్రూ యువ కేంద్ర మాజీ రాష్ట్ర డైరెక్టర్ శ్రీ ఎన్.ఎస్. మనోరంజన్, ఏయూ గౌరవ ప్రొఫెసర్ డాక్టర్ సి. శశికళ పాల్గొన్నారు.

# బద్రుక కళాశాలలో ఘనంగా 'ఆరంభ్2026' ఫ్రెషర్స్ డే వేడుకలు



**హైదరాబాద్ మన జనప్రగతి జూలై 23:**- బద్రుక కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ క్లాసిక్ గార్డెన్స్, సికింద్రాబాద్ లో 'ఆరంభ్2026' ఫ్రెషర్స్ డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని దీపప్రజ్వలనతో ప్రారంభించి, ప్రార్థనా గీతం, అమృత బృందం ప్రదర్శించిన "వైకుంఠంలో విష్ణు రూపం" నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మోహన్ కుమార్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ, కళాశాల విద్యా సంప్రదాయాలు,నైతిక విలువలను విద్యార్థులు అవలంబించుకోవాలని వివరించారు.కళాశాల డైరెక్టర్ జనరల్ ప్రొ. ఎస్. అభిరామ కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు సాధారణ విజయాలతో సంతృప్తి చెందకుండా అత్యున్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. డాక్టర్ ఏ.పీ.జే. అబ్దుల్ కలాం చెప్పిన "చిన్న లక్ష్యాలు పెట్టుకోవడం కాదు మన లక్ష్యం ఎప్పుడు పెద్దదిగా ఉండాలని " అనే సందేశాన్ని గుర్తుచేస్తూ, గొప్ప కలలు కనాలని పిలుపునిచ్చారు. కళాశాల గౌరవ కార్యదర్శి శ్రీ శ్రీకిషన్ బద్రుక మాట్లాడుతూ నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కళాశాల విలువలను పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.గౌరవ అతిథి బద్రుక కళాశాల 1996 బ్యాచ్ పూర్వ విద్యార్థి, శ్రీ శ్రీనివాస డెయిరీ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ శ్రీ అమిత్ షా మాట్లాడుతూ తన వ్యాపార ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. కష్టపడి పనిచేయడం, నాణ్యత, క్రమశిక్షణ, నవీన ఆలోచనలు, మార్పులకు అనుగుణంగా ముందుకు సాగడం విజయానికి మూలమని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు యుగంలో నిరంతర అభ్యాసం, నాయకత్వ లక్షణాలు ఎంతో అవసరమని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా విచ్చేసిన వాణిజ్యశాఖ అధ్యక్షులు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, ఓఎస్‌డీ టు వైస్ ఛాన్సలర్, శాతవాహన విశ్వవిద్యాలయం, డా.డి. హరికాంత్ మాట్లాడుతూ వాణిజ్య విద్య ప్రాధాన్యాన్ని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం పెరుగుతున్నప్పటికీ, విద్యార్థులు నైతిక విలువలు, నిజాయితీ పరమైన ఆలోచనలు , సృజనాత్మక నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచన, మానవ విలువలకు పెంపొందించుకోవాలని సూచించారు,చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ, కంపెనీ సెక్రటరీ, డేటా అనలిటిక్స్, సివిల్ సర్వీసెస్, వ్యాపార రంగం వంటి అనేక కెరీర్ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం చివరలో విద్యార్థి వ్యవహారాల వైస్ ప్రిన్సిపాల్ డా. పి. వెంకటయ్య కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ మితేష్ కడాకియ, అధ్యాపకులు, విద్యార్థులు మరియు నూతన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సత్ప్రవర్తనలో మెలగాలి

**పత్తికొండ మన జనప్రగతి జూలై 23:**- వేద కేసుల్లో సబ్ జైలులో శిక్షలు అనుభవిస్తున్న ముద్దాయిలు బయటకు వచ్చాక సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి అన్నారు. గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ సబ్ జైలును ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఖైదీలకందుతున్న సేవలు, వారికి అందించే ఆహారం, ఆరోగ్య వివరాలు,న్యాయవాదులు ఏర్పాటు చేసుకుని స్తోమత ఉందా లేదా అనే విషయాలపై ఆరా తీశారు. న్యాయవాదులు ఏర్పాటు చేసుకునే స్తోమత లేని వారికి న్యాయ సేవ అధికార సంస్థ ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి టీ.జోష్నాదేవి,జూనియర్ న్యాయవాదులు, సబ్ జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఆవుల నాగభూషణ్ రెడ్డి



**గాలివీడు మన జనప్రగతి జులై 23:**–గాలివీడు మండలం గోపనపల్లి సీనియర్ నాయకులు చెన్నారెడ్డి అత్తయ్య శ్రీమతి కాలవపల్లి రెడ్డమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని,ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించన వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషణ్ రెడ్డి. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రెడ్డమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమలో మాజీ సర్పంచ్ కంసాని చెన్నకేశవరెడ్డి గోపనపల్లి వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంకు శుభ్రపరచాలని గ్రామస్తుల విజ్ఞప్తి





**సిద్ధవటం మన జనప్రగతి జులై 23:**–మండలంలోని ముమ్మడిగుంటపల్లి గ్రామంలో తాగునీటి ట్యాంకు చుట్టూ అపరిశుభ్రత పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండటంతో గ్రామ మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు రెండు నెలలుగా ట్యాంకును శుభ్రపరచకపోవడంతో పాచి పేరుకుపోయిందని, తాగునీటిలో మురికి చేరుతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అపరిశుభ్ర వాతావరణం కారణంగా విరోచనాలు, ఒళ్లునొప్పులు, విషజ్వరాలు వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని పేర్కొంటూ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ట్యాంకును శుభ్రపరచడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయమై ఎంపీడీఓ ఫణి రాజకుమారిని వివరణ కోరగా, సమస్యను సంబంధిత పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి తాగునీటి ట్యాంకును వెంటనే శుభ్రపరిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డైట్‌లో తొలి విడత ప్రవేశాలు నేటి నుంచి ప్రారంభం

- జూలై 29 వరకు ధ్రువపత్రాల పరిశీలన
- డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూలై 23:**–ఆంధ్రప్రదేశ్ డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష2026 ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ డి.ఎల్.ఎడ్. కళాశాలల్లో సీట్లు పొందిన అభ్యర్థులకు తొలి విడత ప్రవేశ ప్రక్రియ జూలై 24 నుంచి ప్రారంభం కానుందని రాయచోటి ప్రభుత్వ డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు.గురువారం డైట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..వెబ్ ఆధారిత ఆప్షన్ల నమోదు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయిందన్నారు. సీట్లు పొందిన వారు అధికారిక వెబ్‌సైట్ నుంచి అడ్మిషన్ లేఖను డౌన్‌లోడ్ చేసుకుని, జూలై 24 నుంచి 29 వరకు తమకు కేటాయించిన ప్రభుత్వ డైట్ కళాశాలలో ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరై సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసుకోవాలని సూచించారు.నిర్దేశిత గడువులోగా ప్రవేశం పొందని అభ్యర్థుల సీట్లు నిబంధనల ప్రకారం తదుపరి విడత కౌన్సెలింగ్‌కు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. డైట్ అధ్యాపకులు మార్ల ఓబుల్‌రెడ్డి, గిరిబాబు యాదవ్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆస్తుల పరిరక్షణకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు: కమిషనర్ శ్రీనివాస విశ్వనాథ్




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జులై 23:**–ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి చెందిన ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో త్వరలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి మున్సిపల్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.పట్టణ పరిధిలోని అనేక మున్సిపల్ స్థలాలకు రక్షణ కంచె లేకపోవడం తన దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. ఫెన్సింగ్ లేకపోవడం వల్ల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందువల్ల దశలవారీగా అన్ని మున్సిపల్ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అయితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఇప్పటికే టౌన్ ప్లానింగ్ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. త్వరలో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, ఫెన్సింగ్ పనుల అమలుపై తుది నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ వెల్లడించారు.

## అదృశ్యమైన తల్లి, కుమారుడి ఆచూకీ లభ్యం

- ఎస్ఐ నరసింహారెడ్డి చాకచక్యానికి ప్రశంసలు



**గాలివీడు మన జనప్రగతి జులై 23:**–గాలివీడు టౌన్ నూలివీడు రోడ్డుకు చెందిన ఈశ్వరమ్మ (40), ఆమె కుమారుడు రంజిత్ కుమార్ రెడ్డి (2) ఈ నెల 14 నుంచి కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గాలివీడు పోలీసులు జులై 21న కేసు నమోదు చేశారు.కేసు నమోదైన వెంటనే గాలివీడు ఎస్ఐ నరసింహారెడ్డి, పోలీసు బృందం మూడు రోజులుగా అన్ని కోణాల్లో నిరంతరంగా గాలింపు చర్యలు చేపట్టింది. సాంకేతిక సమాచారం, స్థానికుల సహకారంతో కడప జిల్లా వేంపల్లెలో తల్లి,కుమారుడిని గుర్తించి గాలివీడు పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. అనంతరం వారిని కుటుంబ సభ్యులకు అప్పగించారు.కేసు నమోదైన వెంకటనే ఆలు పెరగకుండా శ్రమించి తల్లి, కుమారుడి ఆచూకీని గుర్తించడం గాలివీడు పోలీసుల సమర్థతకు నిదర్శనంగా నిలిచింది. ముఖ్యంగా ఈ కేసు ఛేదనలో చొరవ తీసుకుని నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించిన గాలివీడు ఎస్ఐ నరసింహారెడ్డి పాత్ర కీలకంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ విజయంపై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్, గాలివీడు పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ద

## రవితేజ రెడ్డి జన్మదినం సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం

- రామమునిరెడ్డి,వీరభద్ర ఆధ్వర్యంలో అనాధ వృద్ధులకు అన్నదానం




**వేంపల్లె మన జనప్రగతి జులై 23:**–స్థానిక రాజీవ్ నగర్ కాలనీ లోని అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎ. రవి తేజ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం టీడీపీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర ఆధ్వర్యంలో అనాధ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమం లోని అనాధ వృద్ధులకు భోజనాలు వడ్డించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలు, అనాథలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవా భావాన్ని పెంపొందించడానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాహుల్, పవన్ కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా నిర్వహిస్తాం..!

- బీసీవై పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా
- ప్రయాణికుల కోసం బస్ షెల్టర్,చలివేంద్రం ఏర్పాటు



**పోరుమామిళ్ల మన జనప్రగతి జులై 23:**– పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో బీసీవై పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రేగలగడ్డ నారాయణ యాదవ్, శివారపు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల గేటు సమీపంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్, చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అలాగే నాలుగు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకువచ్చారు.అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో త్వరలో బద్వేల్ నియోజకవర్గ స్థాయిలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తామని ప్రకటించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శివారపు నరసింహ యాదవ్, పొల్లు మురళీకృష్ణ యాదవ్, రామయ్య యాదవ్, ఉసేనయ్య, గురప్ప, రోశయ్య, సూర్యనారాయణ, రామయ్య, దస్తగిరి, నాగయ్య, రామచంద్రయ్య, సాంబశివయ్య, మౌలాలి తదితర బీసీవై పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థపై రాచమల్లు ఘాటు విమర్శలు..!

- విద్యా వ్యవస్థను పతన దిశగా నెట్టారు
- మెగా టీచర్స్-పేరెంట్స్ డే నిర్వహించే నైతిక హక్కు చంద్రబాబుకు లేదు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 23:** రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కూటమి ప్రభుత్వ హయాంలో పూర్తిగా పతన దిశగా సాగుతోందని, అలాంటి పరిస్థితుల్లో "మెగా టీచర్స్–పేరెంట్స్ డే" నిర్వహించడం చంద్రబాబు ప్రభుత్వానికి సిగ్గుచేటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "అమ్మఒడి" పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, అదే పథకాన్ని "తల్లికి వందనం" పేరుతో అమలు చేస్తున్నారని ఆరోపించారు.అమ్మఒడి పథకానికి సృష్టికర్త జగన్ మోహన్ రెడ్డి అని, అలాంటి పథకాన్ని నారా లోకేష్ పేరుతో ప్రచారం చేయడం చంద్రబాబు సిగ్గులేని రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో జగన్ తీసుకొచ్చిన అమ్మఒడి పథకం వేలాది కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రంలోని 87 లక్షల మంది విద్యార్థుల్లో కేవలం 67 లక్షల మందికే నగదు అందించి, మిగిలిన 20 లక్షల మందిని విస్మరించిందని ఆరోపించారు. మిగిలిన లబ్ధిదారులకు బకాయి మొత్తాన్ని ఎప్పుడు చెల్లిస్తారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం పాఠశాలల నిర్వహణ కోసం రూ.13 వేల చొప్పున అందించడాన్ని విమర్శించిన చంద్రబాబు, ఇప్పుడు రూ.15 వేల పేరుతో అందరికీ సాయం చేయడంలో విఫలమయ్యారని అన్నారు. "నాడు–నేడు" కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేసిన పాఠశాలల్లో ప్రస్తుతం మౌలిక సదుపాయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, మధ్యలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించలేదని విమర్శించారు.అలాగే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ నిలిపివేశారని, జగన్ హయాంలో నిర్వహించిన జగనన్న కంటి పరీక్షల వంటి కార్యక్రమాలను కూడా కొనసాగించకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతున్నారని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు.

## మోసగాళ్ల ఉచ్చులో పడొద్దు..యువతకు నాగోతు రమేష్ నాయుడు పిలుపు

**నీట్ పరీక్షపై అపోహలు నమ్మొద్దని సూచన**

**లీకేజీకి పాల్పడిన వారిపై కేంద్రం కఠిన చర్యలు తీసుకుంటోందని వెల్లడి**




**రాజంపేట మన జనప్రగతి జూలై 23:**–దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తున్న మోసగాళ్ల ఉచ్చులో యువత చిక్కుకోవద్దని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు పిలుపునిచ్చారు. గురువారం రాజంపేటలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ ఘటనను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి పరీక్షను రద్దు చేసి పారదర్శకంగా మళ్లీ నిర్వహించిందని తెలిపారు. తిరిగి నిర్వహించిన పరీక్ష ఫలితాలు కూడా విడుదలయ్యాయని, అర్హులైన విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. లీకేజీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రధానమంత్రి ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ న్యాయస్థానాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టారని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన నిబంధనలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో అనేక సందర్భాల్లో పరీక్షా పత్రాల లీకేజీలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. భారతదేశాన్ని అప్రతిష్ఠపాలు చేయాలనే ఉద్దేశంతో కొన్ని విదేశీ శక్తులు,దేశ వ్యతిరేక భావజాలంతో ఉన్న వ్యక్తులు వివిధ అంశాలను అడ్డం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ప్రశ్నించే హక్కు ఉందని పేర్కొన్న ఆయన, ఆ హక్కు పేరుతో దేశ వ్యతిరేక శక్తులు, నీట్ పరీక్షతో సంబంధం లేని వ్యక్తులు, అర్బన్ నక్సల్స్ తదితరులు యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ప్రచారాలను నమ్మకుండా దేశాభివృద్ధికి తోడ్పడాలని యువతకు నాగోతు రమేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు.

## భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు

- సకాలంలో వర్షాలు కురిసి గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు
- అమ్మవారిని దర్శించుకున్న స్థానిక నాయకులు



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 23:**–కడపచెన్నై జాతీయ రహదారిపై భాకరాపేట సమీపంలో వెలసిన గ్రామదేవత శ్రీ ఎల్లమ్మ అమ్మవారికి గురువారం మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో తమ మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారుజాము నుంచే మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలతో ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతో కళకళలాడింది. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, హారతులు నిర్వహించి గ్రామంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో సిద్ధవటం ఎస్సై హారికతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వారికి సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పుత్తా రామచంద్రయ్య, తుర్రా ప్రతాప్ నాయుడు, రామ్మోహన్ నాయుడు, నాగం నరసింహారెడ్డి, పుత్తా ఎల్లయ్య, బాలయ్య, రాటాల రామయ్య, అవ్వారు రవిశంకర్, పుత్తా శివానంద, పుత్తా సుధీర్ రాయల్, బాలచంద్రతో పాటు గ్రామ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
24- 07 - 2026

# వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలతో మౌలాలి జన్మదిన వేడుకలు

**● అన్నదానం, పండ్లు, బిస్కెట్లు, ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ చేసిన "మనఊరికోసం" స్వచ్ఛంద సేవా సంస్థ**



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 23:**-మాధవరం-1 గ్రామానికి చెందిన మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు దుర్గం దస్తగిరి కుమారుడు మౌలాలి జన్మదినాన్ని పురస్కరించుకుని కొత్తమాధవరం సమీపంలోని కాశినాయన వృద్ధాశ్రమంలో గురువారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపడంతో పాటు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అనంతరం పండ్లు, బిస్కెట్లు, ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది మౌలాలి జన్మదినాన్ని మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా మౌలాలి కుటుంబ సభ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి కుటుంబ సభ్యులు తస్లీం, సంస్థ సభ్యులు సామల చెంగయ్య, కిశోర్, సుధీర్, ఆశ్రమ నిర్వాహకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై వైఎస్ మనోహర్ రెడ్డి త్వరిత స్పందన

**● హర్షం వ్యక్తం చేసిన స్థానికులు ● ప్రజలకు కనీస అవసరాలు అందించడమే మా బాధ్యత ● మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూలై 23:**- పులివెందుల పట్టణంలోని మంగళ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యపై మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. స్థానికులు తాగునీటి సరఫరా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన దృష్టికి తీసుకురావడంతో వెంటనే సంబంధిత ప్రాంతానికి చేరుకుని సమస్యను పరిశీలించారు.ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న వైఎస్ మనోహర్ రెడ్డి, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అక్కడే పైప్‌లైన్,వాల్వ్ తదితర అంశాలను పరిశీలించి,నీటి సరఫరా పునరుద్ధరణకు అవసరమైన చర్యలు చేపట్టించారు.దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని అందించడం స్థానిక సంస్థల ప్రధాన బాధ్యత అని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి తెలుసుకుని వెంటనే పరిష్కరించడమే మా లక్ష్యం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప,పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్,వైసీపీ నాయకులు డేనియల్,వెంకట పతి తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జులై 23:**-ఏపీ మున్సిపల్ వర్కర్స్అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ( సీఐటీయూ )దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్( సీఐటీయూ ) జిల్లా అధ్యక్షులు బీవీ రమణ పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట పట్టణ అధ్యక్షులు మద్దెల.చెన్నయ్య అధ్యక్షతన మున్సిపల్ కార్మికులు చేపట్టిన ధర్నా లో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు మాట్లాడుతూ రాయచోటి మున్సిపాలిటీలో చనిపోయిన, రిటైర్డ్ వర్కర్స్ స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశం ఇవ్వాలని కోరారు. డ్రైవర్ లకు పెరిగిన రెండు సంవత్సరాల జీతం ఇవ్వాలని, సమ్మె కాలంలో కాలం వేతనం ఇవ్వాలని కోరారు. మున్సిపల్ వాహనాలకు మరమ్మత్తులు చేసి భద్రత కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు, ఐడి కార్డులు ఇవ్వాలన్నారు. నాణ్యమైన పని ముట్లు ఇవ్వాలన్నారు.సుప్రీం తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఇంజినీరింగ్ కార్మికులకు సంక్షేమపతకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కమీషనర్ కి అందజేశారు. కమీషనర్ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్మికులు వెంకటలక్ష్మి మమత మాధవి అక్బర్ చంద్రశేఖర్ సిద్ధమాల్లు, సిద్దయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# నేడు మెగా పేరెంట్స్-డే 4.0..విజయవంతం చేద్దాం..

**● ఎంఈఓలు,వీరన్న,మల్లికార్జున పిలుపు**




**బొమ్మనహల్ మన జనప్రగతి జూలై 23:**-రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు బొమ్మనహల్ మండలం లోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలల్లో మెగా పేరెంట్స్-డే 4.0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జున తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ సమావేశంలో పాల్గొని,తమ పిల్లల విద్యా ప్రగతి,హాజరు, ప్రతిభ,పాఠశాల అభివృద్ధి అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించాలని సూచించారు.ఈ సందర్భంగా మండలంలోని ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు విద్యార్థులు,తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జున,కోరారు.

# కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

**● కడప జిల్లాలో రైల్వే అభివృద్ధి,కొత్త హాల్ట్‌లపై వినతిపత్రాలు సమర్పణ**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 23:**- గురువారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కడప జిల్లాలోని రైల్వే అభివృద్ధి,ప్రయాణికుల సౌకర్యాలకు సంబంధించిన పలు కీలక అంశాలపై మంత్రిగారికి వేర్వేరు లేఖల ద్వారా వినతిపత్రాలు సమర్పించారు.జిల్లాలోని ప్రముఖ పారిశ్రామిక,రవాణా కేంద్రమైన యర్రగుంట్ల రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ పరిధిలోకి తీసుకువచ్చి,ఆధునిక వసతులతో అభివృద్ధి చేయాలని కోరారు.జిల్లా కేంద్రమైన కడప రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, మెరుగైన సేవలు అందించేందుకు రెండు షిఫ్టులలో రిజర్వేషన్ కౌంటర్లను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.కడప జిల్లా పరిధిలోని పలు ప్రధాన రైల్వే స్టేషన్లలో దూరప్రాంతాలకు వెళ్లే ముఖ్యమైన మరిన్ని రైళ్లకు స్టాపేజ్ (నిలుపుదల) కల్పించాలని కోరారు.ఎంపీ వినతులపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ అంశాలపై తక్షణమే పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు.

# ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్‌తో రవాణా రంగంలో పారదర్శకత

**● రవాణాదారుల ఖర్చులు తగ్గేలా**

**ఏపీ ట్రాన్స్‌పోర్ట్ కనెక్ట్: ఎంవీఐ బి.వెంకట ప్రసాద్**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 23:**-రవాణా రంగంలో పారదర్శకత,సౌలభ్యం పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఏపీ ట్రాన్స్పోర్ట్ కనెక్ట్ మొబైల్ యాప్ రవాణాదారులు,లారీ యజమానులు మరియు డ్రైవర్లకు ఎంతో ఉపయోగపడుతుందని పులివెందుల మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవీఐ) బి.వెంకట ప్రసాద్ తెలిపారు.ఈ యాప్ వినియోగం మరియు ప్రయోజనాలపై పులివెందుల ఎంవిఐ ఆఫీస్ ఆధ్వర్యంలో స్థానిక ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంవిఐ యాప్ ద్వారా కలిగే ముఖ్యమైన ప్రయోజనాలను వివరించారు.రవాణాదారులు,డ్రైవర్లు,వాహనాల డిజిటల్ నమోదుతో పాటు డ్రైవింగ్ లైసెన్స్,పర్మిట్,పియూసీసీ మరియు ఇతర చట్టబద్ధ పత్రాలను సులభంగా ధృవీకరించుకోవచ్చన్నారు.దూరం,ట్రాఫిక్,ఇంధన వ్యయం మరియు టోల్ రుసుముల ఆధారంగా అత్యంత అనుకూలమైన మార్గాల సూచనలు పొందవచ్చు అన్నారు.రవాణా ఆర్డర్ల సృష్టి, కేటాయింపు,ట్రాకింగ్ మరియు సమగ్ర నిర్వహణ సౌలభ్యం ఉంటుంది.ఖాళీగా తిరిగివెళ్లే లారీలకు అందుబాటులో ఉన్న రిటర్న్ లోడ్‌లను అనుసంధానించి, ఖాళీ ప్రయాణాల ఖర్చును తగ్గించవచ్చును అని తెలిపారు.రోడ్డు,రైలు,విమాన మరియు సముద్ర రవాణా ద్వారా జరిగే సరుకు రవాణాపై రియల్-టైమ్ సమాచారం లభిస్తుందని మొబైల్ జీపీఎస్,టెలిమాటిక్స్ మరియు ఫాస్టాగ్ ఆధారిత సమాచారంతో వాహనాల ప్రత్యక్ష ట్రాకింగ్ చేయవచ్చును అని ధృవీకరించబడిన డ్రైవర్ల వివరాలను జిల్లా మరియు ప్రాంతాల వారీగా శోధించగలిగే సమగ్ర డేటాబేస్ అందుబాటులో ఉంటుందన్నారు.ఈ సమావేశంలో బివిఆర్ ట్రాన్స్‌పోర్ట్,వేముల ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధులు మరియు పులివెందుల లారీ యజమానులు పాల్గొని యాప్ పనితీరుపై అవగాహన పెంచుకున్నారు.

# శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

**ప్రత్యేక అలంకారంలో సాయినాధుడు**

**ఆలయ అభివృద్ధికి సహకరించండి: ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 23:**-పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నవాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన,అష్టోత్తర శతనామావళి,తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. **ఆలయ అభివృద్ధికి సహకరించండి** ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**తల్లి జ్ఞాపకార్థం అంధులకు**

# సేవా కార్యక్రమాలు

**- అమ్మ సేవా సమితి అధ్యక్షుడు పూల రమేష్**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 23:**అమ్మ సేవా సమితి అధ్యక్షుడు పూల రమేష్ ఆధ్వర్యంలో తల్లి పూల పాపమ్మ వర్ధంతి సందర్భంగా అంధులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంధులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు మరియు ప్రతి సంవత్సరం మా అమ్మ జ్ఞాపకంగా శ్రీ వీరనారాయణ ఆశ్రమం నందు అంధులకు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు.అక్కడ ఉన్న అంధులు పూల పాపమ్మ పేరు మీద ప్రార్థన మరియు పూల పాపమ్మ ఆత్మ శాంతి కలగాలని వారు కోరుకున్నారు.ఈ సందర్భంగా పూల రమేష్ కోడలు పూల సుజాత, మనవడు సాయి చిరంజీవి, మనవరాలు మౌనిక,సాగర్ బాబు,భవాని,మణికంఠ, నవీన్,చిన్న నరేంద్ర,గుంటూరు పాపారావు,ప్రసాద్,లక్ష్మీ నరసమ్మ దేవి,చరణ్,ఆశ్రమం నిర్వాహకులు అనిమేల రామమోహన్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

**కేజీబీవీ విద్యార్థినులకు పోషకాహారం,డెంగీ**

# నివారణపై అవగాహన



**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 23:**-మండల కేంద్రంలోని స్తానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో పీహెచ్‌సీ వైద్యాధికారి డా.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థినులకు పోషకాహారం,స్టాప్ డయేరియా, డెంగీ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డా.శ్రీలక్ష్మి మాట్లాడుతూ..విద్యార్థినులు సమతుల ఆహారం తీసుకోవాలని అదే విధంగా ఐరన్ పుష్కలంగా ఉండే చిక్కీలు,ఆకుకూరలు, కూరగాయలు,పండ్లు ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు.అలాగే చేతులు శుభ్రంగా కడుక్కోవడం (హ్యాండ్‌వాష్),వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా డయేరియా,డెంగీ వంటి వ్యాధులను నివారించవచ్చని వివరించారు,ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ కమలమ్మ, సీహెచ్ఓ ఎన్.ఈశ్వరయ్య, ఉపాధ్యాయినులు,ఏఎన్ఎం భాగ్యశ్రీ,ఆశ కార్యకర్తలు శివగంగమ్మ,మధులత, మలేరియా కార్యకర్త భీమ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ



**శేరిలింగంపల్లి మన జన ప్రగతి జూలై 23:**-బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ గారి 50 వ పుట్టిన రోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా ఉమ్మడి చందానగర్ డివిజన్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మాజీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సామ వెంకట్ రెడ్డి మరియు బొబ్బ చారిటబుల్ డైరెక్టర్,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ముఖ్య అతిధులుగా 5 ప్రభుత్వం పాఠశాలలో ఎం.పి.పి ఉర్దూ మీడియం స్కూల్,వేముకుంట ఎం.పి.పి తెలుగు మీడియం స్కూల్,వేముకుంట, ఎం.పి.పి స్కూల్,వేమన వీకర్ సెక్షన్,ఎం.పి.పి స్కూల్,శివాజీ నగర్ బస్తి,ఎం.పి.పి స్కూల్ ఇందిరా నగర్ బస్తి,లలో మొదలగు పాఠశాలలో సుమారు 600 మంది విద్యార్థులకు సుమారు 5000 వేల నోట్ బుక్స్,600 పెన్సిల్ బాక్సులు"2 పెన్నులు,పెన్సిల్,స్కేల్,షర్పనర్,రబ్బర్,"మొదలగు సుమారు 3 లక్షల విలువ గల విద్య సామగ్రిని బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులకు బీ.ఆర్ .ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. టీ. ఆర్ 50వ పుట్టిన రోజు సందర్భంగా కానుకగా అందచేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ శర్మ, రాజన్న, ఎం.డి సలీం, చందర్ రావు,నగేష్ రెడ్డి,ప్రమోద్,అంజి,శేఖర్, వంశీ రెడ్డి,రామా రావు,అనంత రెడ్డి,శభన,సునీత,శ్రీను,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ నిరసనలపై భాను ప్రకాష్ ఘాటు వ్యాఖ్యలు




**పులివెందుల టౌన్ మన జనప్రగతి, జూలై 23:-** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీ అంశంపై కొనసాగుతున్న నిరసనలపై కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాను ప్రకాష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. గురువారం సాయంత్రం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో భాను ప్రకాష్ మాట్లాడుతూప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా గౌరవం పొందుతున్న నేపథ్యంలో బీజేపీ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి నీట్ పేపర్ లీకేజీ అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వినియోగించుకుంటోందని ఆయన ఆరోపించారు. దేశాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు జరుగుతున్నప్పటికీ అవి ఎట్టి పరిస్థితుల్లోనూ విజయవంతం కావని అన్నారు.విద్యార్థుల ముసుగులో చదువుతో సంబంధం లేని యువకులను నిరసనల్లోకి తీసుకొచ్చి దేశంలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి చర్యలను బీజేపీ సమర్థవంతంగా అడ్డుకుంటుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు తమ పాలనలో జరిగిన కుంభకోణాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని భాను ప్రకాష్ విమర్శించారు. లీకేజీ వ్యవహారంలో ఎవరైనా తప్పు చేసి ఉంటే వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టం చేశారని చెప్పారు. ఒకరి తప్పును మొత్తం సమాజానికి ఆపాదించడం సరికాదని అన్నారు.భవిష్యత్తులో ఇటువంటి లీకేజీలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని ప్రధాని స్పష్టం చేశారని తెలిపారు. అలాగే దేశాన్ని అస్థిరపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రజలంతా ఐక్యంగా అడ్డుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారని పేర్కొన్నారు.నిరసనలను కవర్ చేయడానికి వెళ్లిన మహిళా జర్నలిస్టుపై కొందరు అసభ్యంగా ప్రవర్తించడం తీవ్రంగా ఖండనీయమని భాను ప్రకాష్ అన్నారు. అలాంటి వ్యక్తులను విద్యార్థులుగా పరిగణించలేమని, వారి ప్రవర్తన వెనుక రాజకీయ ప్రేరణలు ఉన్నాయని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు వాజ్‌పాయి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నవీన్ కుమార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, పోక్సో, ఎన్‌డీపీఎస్ చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీసుల అవగాహన కార్యక్రమం**

**ర్యాగింగ్, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ నబిరసుల్ సూచన**



**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 23:-**బొమ్మనహాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం (ఎన్‌డీపీఎస్), చిన్నారుల లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం (పోక్సో), ర్యాగింగ్ నిరోధక చట్టం, ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని మండల ఎస్ఐ నబిరసుల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నబిరసుల్ మాట్లాడుతూ, రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు, లింకులు, నకిలీ సందేశాలను నమ్మి వ్యక్తిగత లేదా బ్యాంకు వివరాలను ఎవరికీ ఇవ్వవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. పోక్సో చట్టం ఉద్దేశ్యాన్ని వివరిస్తూ మహిళలు, బాలికల పట్ల గౌరవంగా వ్యవహరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థులు పరస్పరం స్నేహభావంతో, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలపై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడపకూడదని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ ప్రమాదాలకు దారితీస్తుందని వివరించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేంపల్లెలో ఘనంగా టీడీపీ యువనేత జన్మదిన వేడుకలు

**- కార్యకర్తలు,అభిమానుల మధ్య భారీ కేక్ కటింగ్,బైక్ ర్యాలీ**



**వేంపల్లె మన జనప్రగతి జూలై 23:-**తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్జగుట్టు రవితేజరెడ్డి జన్మదిన వేడుకలను టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉర్దూ షాదిఖానలో భారీ కేక్ కటింగ్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. తమ అభిమాన యువనేత జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో టిడిపి మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, ఫక్కిర్ పల్లి యువనేత ఇస్మాయిల్ ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరబద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్,నాయకులు దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి,మహమ్మద్, డక్కారమేష్, జబిబుల్లా, మడకశ్రీను, సుధాకర్ రెడ్డి, గణేష్, సానే రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ సయ్యద్ షా మెహమూద్ బాషా బుఖారి (రహ్.) 9వ వార్షిక ఉర్స్-ఏ-షరీఫ్ ఘనంగా నిర్వహణ

- **భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు, చాదర్ పేషీ**
- **వేలాది మంది భక్తులకు లంగర్ పంపిణీ.. ప్రముఖులు హాజరు**



**కలికిరి మన జనప్రగతి జూలై 23:-**అన్నమయ్య జిల్లా కలికిరి మండలం మహల్ గ్రామంలోని హకీమ్ హజ్రత్ ఖ్వాజా సయ్యద్ షా మెహమూద్ బాషా బుఖారి (రహ్.) దర్గా షరీఫ్‌లో 9వ వార్షిక ఉర్స్-ఏ-షరీఫ్ వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దర్గాను విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించగా, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.కార్యక్రమం ఖుల్, పవిత్ర ఖుర్‌ఆన్ పారాయణంతో ప్రారంభమై దేశంలో శాంతి, సామరస్యం, సుభిక్షం కోసం ప్రత్యేక దువాలు నిర్వహించారు. చాదర్ పేషీ కార్యక్రమంలో భక్తులు చాదర్లను సమర్పించి, పవిత్ర సమాధిపై పుష్పాంజలి ఘటించారు.సూఫీ సంప్రదాయంలో భాగంగా లంగర్‌ను వేలాది మంది భక్తులకు పంపిణీ చేశారు. ఉర్స్ వేడుకలను సజ్జాదా నషీన్లు డా. సయ్యద్ జమాలుల్లా బాషా బుఖారి, డా. సయ్యద్ మహమ్మద్ రియాజ్ బుఖారి, సయ్యద్ ఫయాజ్ బుఖారి, సయ్యద్ మహమ్మదుల్లా బుఖారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఫ్తీ షరీఫుర్ రహ్మాన్ సాహెబ్, మౌలానా ముకీమ్ అహ్మద్ రిజ్వీ, డా. షఫీ అహ్మద్ ఖాద్రి సూఫీ తత్వం ప్రేమ, శాంతి, మానవ సేవకు ప్రతీక అని పేర్కొన్నారు.వేడుకలకు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా, మాజీ మైనారిటీల కమిషన్ కమిషనర్ డా. ఇక్బాల్ ఖాన్ హాజరై నిర్వాహకులను అభినందించారు. ప్రత్యేక దువాతో ఉర్స్ వేడుకలు ముగిశాయి.

# ఇద్దరు నేరస్థులపై పీడీ చట్టం అమలు

**- కడప ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వెల్లడి**



**కడప, మన జనప్రగతి, జూలై 23:-** ప్రజా శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తూ పదేపదే నేరాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులపై ఆంధ్రప్రదేశ్ ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం (పీడీ యాక్ట్) కింద నిర్బంధ ఉత్తర్వులు అమలు చేసినట్లు కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, తెలిపారు.చెన్నూరు మండలానికి చెందిన షేక్ జహీరుద్దీన్ అలియాస్ అబ్బాస్‌పై పీడీ చట్టం ప్రయోగించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించడం, మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టడం, చట్టవిరుద్ధ సమావేశాల్లో పాల్గొనడం, సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, ప్రభుత్వ అధికారులను బెదిరించడం, ప్రజా శాంతికి భంగం కలిగించడం వంటి ఆరోపణలపై అతనిపై కడప జిల్లాలో మొత్తం 10 కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు.అలాగే తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలానికి చెందిన తొండ శాంతి అలియాస్ కాసమ్మపై కూడా పీడీ చట్టం అమలు చేసినట్లు తెలిపారు. తరచూ దొంగతనాలు, ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతూ అరెస్టు కావడం, బెయిల్‌పై విడుదలైన తర్వాత మళ్లీ నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆమెపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఆమెపై కడపతో పాటు ఇతర జిల్లాల్లో మొత్తం 38 కేసులు నమోదైనట్లు వెల్లడించారు.ఈ ఇద్దరి కార్యకలాపాలు ఆంధ్రప్రదేశ్ ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం, 1986 పరిధిలోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు పర్యవేక్షణలో, ఆర్ఎస్ఏఎస్‌టీఎఫ్ ఇన్‌చార్జి సి. శంకర్ రెడ్డి, చెన్నూరు ఇన్‌స్పెక్టర్ ఎస్.కె. చాంద్ బాషా, బద్వేలు ఇన్‌స్పెక్టర్ బి. రామకృష్ణలు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరికి పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వుల కోసం ప్రతిపాదనలు సమర్పించారు.ఆ ప్రతిపాదనల మేరకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జూలై 22న పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయగా, వాటిని సంబంధిత నిందితులపై అమలు చేసేందుకు కేంద్ర కారాగార అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అవసరమైతే పీడీ యాక్ట్‌తో పాటు జిల్లా బహిష్కరణ చర్యలు కూడా తీసుకుంటామని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ స్పష్టం చేశారు.పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు పొందడంలో కృషి చేసిన సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# నీట్ లీకేజీపై కేంద్ర విద్యాశాఖ మంత్రికి రాజీనామా డిమాండ్..!

**- జూలై 24న కేజీ టు పీజీ బంద్‌కు పిలుపు**




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 23:-**నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య తెలుగు రాష్ట్ర విద్యార్థి సమైక్య, జాతీయ గిరిజన విద్యార్థి యువజన సంఘం, జాతీయ ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు.స్థానిక ఆర్ట్స్ కళాశాలలో గురువారం నిర్వహించిన సమావేశంలో పిఎస్వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి, తెలుగు రాష్ట్ర విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల జయరాజు, జాతీయ గిరిజన విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర నాయకుడు ఎరుకల ప్రసాద్, జాతీయ ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు రమేష్ మాట్లాడుతూ, ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నీట్ లీకేజీకి నిరసనగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్య అని పేర్కొన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, పరీక్ష రాసిన విద్యార్థులందరికీ న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ నేపథ్యంలో జూలై 24న దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బంద్‌కు తమ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు, విద్యార్థినులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, యువత, ప్రజలు బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు పవన్, హరీష్, సుమన్, భాషా, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# వీబీజీరామ్‌జీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీఓ విజయభాస్కర్

**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 23:-**మండల పరిధిలోని గోవిందవాడ గ్రామ పంచాయతీ పరిధిలో కల్లుదేవనహళ్లి గ్రామంలో జరుగుతున్న వీబీజీరామ్‌జీ అభివృద్ధి పనులను మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) విజయభాస్కర్ గురువారం పనుల నాణ్యత,పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశిత ప్రమాణాలకు పరిశీలించారుఈ సందర్భంగా ఎంపిడిఓ కూలీలతో మాట్లాడుతూ..పనుల సకాలంలో అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి కూలీలకు సూచనలు చేశారు,ముఖ్యంగా గ్రామాలలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా అగస్త్యేశ్వర ఆలయంలో విశేష పూజలు

**- శాకంబరీ దేవి అలంకారం**



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 23:-**స్థానిక శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 25-07-2026 (శనివారం) తొలి ఏకాదశి, ఆషాఢ మాస విశేష పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కె.వి. రమణ తెలిపారు. ఉదయం శ్రీ అగస్త్యేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించను న్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి 200 కిలోల కూరగాయలతో విశేష శాకంబరీ దేవి అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. అలాగే విశేష తీర్థప్రసాదాల పంపిణీ కూడా జరుగుతుంది. సాయంత్రం శ్రీ అగస్త్యేశ్వర స్వామివారు, అమ్మవార్లు, శ్రీ అభయ వరద శ్రీ సీతారామచంద్ర స్వామివారి ఉత్సవ విగ్రహాలతో ఆలయ తిరుమాడ వీధుల్లో అంగరంగ వైభవంగా మెరవణి నిర్వహించనున్నారు. ఈ పవిత్ర కార్యక్రమాల్లో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ఈవో కె.వి. రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలకమండలి సభ్యులు విజ్ఞప్తి చేశారు.
జలధారతో కనగిరి పెద్ద చెరువుకు జలకళ

# బ్రీచ్ పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలి: కలెక్టర్ నిశాంత్ కుమార్

**కలికిరి, మన జనప్రగతి జూలై 23 :-** జలధార కార్యక్రమం ద్వారా చెరువుల నీటి నిల్వ సామర్థ్యం పెరిగిందని, నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.గురువారం పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డితో కలిసి కలికిరి మండలంలోని కనగిరి పెద్ద చెరువును కలెక్టర్ పరిశీలించారు. చెరువు మొత్తం 36 ఎంసీఎఫ్‌టీల నిల్వ సామర్థ్యానికి గాను ప్రస్తుతం 27 ఎంసీఎఫ్‌టీల నీరు నిల్వ ఉందని అధికారులు వివరించారు. ఈ చెరువు ద్వారా సుమారు 175 ఎకరాలకు సాగునీటి ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. జలధార కార్యక్రమంలో చేపట్టిన క్యాస్కేడ్ అభివృద్ధి పనులతో నీటి నిల్వలు మెరుగుపడ్డాయని అధికారులు పేర్కొన్నారు.అనంతరం దండువాంచెరువును సందర్శించిన కలెక్టర్, బ్రీచ్ మరమ్మతు పనులను పరిశీలించి వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతం చేసి వారం రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చెరువుల భద్రత, నీటి నిల్వ సామర్థ్యం, సాగునీటి వినియోగంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జికి ఎమ్మార్పీఎస్ నిరసన

- దాడులకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని విజ్ఞప్తి




**పత్తికొండ మన జనప్రగతి జూలై 23:-** ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని ఖండిస్తూ గురువారం పత్తికొండలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రామకొండ వెంకటేశ్వర్లు మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బురుజుల పులికొండ మాదిగ, జిల్లా కన్వీనర్ బొంతల నరసింహులు మాదిగ, జిల్లా నాయకుడు గోపాలం ఉచ్చూరప్ప మాదిగ మాట్లాడుతూ, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. దాడికి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ముత్యాల ప్రసాద్ మాదిగ, నరసింహులు, స్థానిక నాయకులు లక్ష్మన్న, రంగన్న, శికామణి, భీమన్న, ముత్యాల చిన్న, జయరాముడు, కాశన్న, జక్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత..!

- బాల్య వివాహాలకు చెక్ పెట్టాలి
- బాలికల భద్రతపై ఐసీడీఎస్ అవగాహన




**వేముల మన జనప్రగతి జూలై 23:-**బాలికల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు సమాజమంతా కలిసి కృషి చేయాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ హసీనా పిలుపునిచ్చారు. బేటీ బచావోబేటీ పడావో, "బాలికే భవిష్యత్తు" కార్యక్రమంలో భాగంగా వేముల మండలంలోని గొల్లలగూడూరు, నల్లచెరువుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గురువారం బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హసీనా మాట్లాడుతూ...ఆడ,మగ అనే తేడా లేకుండా పిల్లలిద్దరికీ సమాన అవకాశాలు కల్పించాలని, బాలికల విద్యకు కుటుంబ సభ్యులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. "ఇల్లాలు చదివితే ఇంటికి వెలుగు.. బాలిక చదివితే దేశానికి వెలుగు" అనే సందేశంతో విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, బాలికలపై జరిగే శారీరక,మానసిక వేధింపుల గురించి వివరించి, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే చైల్డ్ హెల్ప్లైన్1098కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభుదాసు, ఉపాధ్యాయులు,మహిళా సంరక్షణ కార్యదర్శి ఎం.అపర్ణ,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలికిరి బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు ఇంటర్ అప్‌గ్రేడ్



**కలికిరి, మన జనప్రగతి జూలై 23 :-** కలికిరిలోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే బాలికల బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను 202627 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్మీడియట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. పీలేరు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డితో కలిసి పాఠశాలను సందర్శించిన కలెక్టర్, ఇంటర్ విద్యార్థినుల కోసం అదనపు తరగతి గదులు, డార్మిటరీ, డైనింగ్ హాల్, ప్రహరీ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సొసైటీ ద్వారా రూ.40 లక్షలు మంజూరయ్యాయని, అవసరమైతే అదనపు నిధులు కూడా సమకూరుస్తామని తెలిపారు. ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ కోర్సుల్లో ఒక్కో విభాగంలో 80 మంది విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థినులకు మెరుగైన విద్య, నాణ్యమైన వసతి, సురక్షిత వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

# నేతన్న సేవతో చేనేతలకు ఆర్థిక దన్ను: మంత్రి సవిత



**అమరావతి, మన జనప్రగతి జూలై 23:-** రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం లి'నేతన్న సేవ'లి పథకాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ఈ పథకం కింద లి51,952 మంది చేనేతలకు ఏటా రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయంలి అందించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం బడ్జెట్‌లో లిరూ.250 కోట్లులి కేటాయించగా, లిఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగాలి పథకాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం లి85,678 మంది చేనేతలకు నెలకు రూ.4 వేల ఎన్టీఆర్ భరోసా పెన్షన్, అలాగే లిలిఉచిత విద్యుత్ పథకంలి అమలులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ పథకాలతో కలిసి ఒక మగ్గం నేతన్న కుటుంబానికి ఏడాదికి లిరూ.81,640, మరమగ్గం నేతన్న కుటుంబానికి లిలిరూ.94 వేల వరకు ప్రత్యక్ష లబ్ధిలి కలుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో టెక్స్‌టైల్స్ పార్కులు, క్లస్టర్ల ఏర్పాటుతో పాటు నూలు కొనుగోలుపై లి15 శాతం సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్ కింద ఏటా లిలిరూ.5 కోట్లులి మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ నెల లి26న ప్రజాబంధు ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగాలి నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్‌పై మంత్రి సవిత విమర్శలు చేస్తూ, ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఆయన విఫలమయ్యారని ఆరోపించారు.

# అన్న క్యాంటీన్ పేద ప్రజలకు వరం

## మాదాసి,మాదారి కురవ నియోజకవర్గ అధ్యక్షుడు కేపీ బ్రహ్మయ్య



**పత్తికొండ మన జనప్రగతి జూలై 23:-**రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కార్యక్రమం పేద ప్రజలకు వరంలాంటిదని టీడీపీ సీనియర్ నాయకుడు,మాదాసిమాదారి కురవ నియోజకవర్గ అధ్యక్షుడు కేపీ బ్రహ్మయ్య అన్నారు. గురువారం పత్తికొండ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయనకు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు చొరవతోనే పత్తికొండ డివిజన్ కేంద్రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు సాధ్యమైందన్నారు. పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు జేబులో డబ్బులు లేవని ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా కేవలం రూ.5కే మధ్యాహ్న భోజనం అందుబాటులో ఉండటం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. పేదలు, కూలీలు, వృద్ధులు, నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో మేలు చేస్తుందని, ప్రజలకు అందుబాటు ధరలో నాణ్యమైన భోజనం అందించడం ప్రభుత్వ సంక్షేమానికి నిదర్శనమని అన్నారు. పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుంటున్నారని ఆయన కొనియాడారు.

# మదనపల్లెలో పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమం



**మదనపల్లె, మన జనప్రగతి జూలై 23 :-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మదనపల్లెలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పోటీ పరీక్షలు, కెరీర్ అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్సి ఆర్ఆర్ బి, బ్యాంకింగ్, గ్రూప్-1, గ్రూప్-2, ఏపీపీఎస్సీ, యూపీఎస్సీ తదితర పోటీ పరీక్షల విధానం, సన్నద్ధత, సమయ నిర్వహణ, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు కర్నూలు రీజియన్ ప్రాంతీయ ఉపాధి అధికారి శ్రీనివాసులు, కళాశాల కరస్పాండెంట్ గురు ప్రసాద్ నాయుడు, ప్రిన్సిపాల్ రామాదేవి, అన్నమయ్య జిల్లా ఉపాధి అధికారి హెచ్. దొనప్ప, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. శ్యామ్ మోహన్ పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, ఏపీఎస్ఎస్ డి సి అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# 31న కనీస వేతనాల కై అంగన్వాడీ ధర్నా జయప్రదం చేయండి

- ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఇంచార్జి డి.భాగ్యలక్ష్మి

**రాయచోటి స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి 23:-**ఈ నెల 31 న రాష్ట్ర వ్యాప్తంగా కనీస వేతనాల కోసం చేపట్టిన స్కీమ్ వర్కర్స్ ధర్నా లో అంగన్వాడీ లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి స్థానిక బాలసదనం ఆవరణలో అధ్యక్షురాలు సుకుమారి అధ్యక్షతన ప్రాజెక్టు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మట్లా డుతూ అంగన్వాడీ లకు లకు గత 8 సంవత్సరాలనుండి వేతనాలు పెంచకుండా పనిభారం పెంచి వేదనకు గురి చేస్తున్నారని తెలిపారు. నవ చేతనయాప్ రద్దు చేయాలని పెండింగ్ జీతాలు ఇవ్వాలని గ్రాట్యూటీ అమలు చేయాలని జరిగే ధర్నా లో అందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 31 ధర్నా పోస్టర్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు తో కలసి గోడ పత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో ఓబుళమ్మ ప్రభావతి లక్ష్మి ప్రసన్న శారద శిరీష శోభారాణి అనీష సావిత్రి రుక్మిణి మోహన కుమారి ఇరగమ్మ తదితరులు పాల్గొన్నారు

# వైవీయూలో పీజీ కోర్సులకు లేటరల్ ఎంట్రీ ప్రవేశాలు




**కడప మన జనప్రగతి జూలై 23:-**యోగివేమన విశ్వవిద్యాలయం (వైవీయూ)లో పీజీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయ ప్రవేశాల సంచాలకులు ప్రొఫెసర్ టి. లక్ష్మీప్రసాద్ తెలిపారు. నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఈ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 23 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు ప్రవేశ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎంఏ ఎకనామిక్స్, హిస్టరీ అండ్ ఆర్కియాలజీ, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ, ఎంసామ్, ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్, సైకాలజీ, బోటనీ, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, జువాలజీ, ఎంబీఏ, ఎంబీఏ హెచ్ఆర్, ఎంసీఏ తదితర కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అర్హత కలిగిన విద్యార్థులు కడపలోని వైవీయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయంలో హాజరై ప్రవేశాలు పొందాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం www.yvu.edu.in-ల వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

# పులివెందులలో 86.99 శాతం పూర్తయిన ఓటర్ల ప్రత్యేక సవరణ ప్రక్రియ

## - ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వరి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూలై 23:** పులివెందుల నియోజకవర్గంలో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్ ) శరవేగంగా కొనసాగుతోందని ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వరి తెలిపారు. గురువారం ఆమె వివరాలను వెల్లడిస్తూ నియోజకవర్గంలో ఉన్న మొత్తం ఓటర్లందరికీ ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ 100 శాతం పూర్తయిందని తెలిపారు. నియోజకవర్గం మొత్తం ఓటర్లు 2,30,276 ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ 100 శాతం పూర్తి అయిందని, డిజిటలైజేషన్ 2,00,315 మంది (86.99 శాతం)ఇప్పటివరకు 2,00,315 మంది ఓటర్లకు సంబంధించిన వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని,మిగిలిన ప్రక్రియను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని డిప్యూటీ తహశీల్దార్ పేర్కొన్నారు.

# టిడిపి కార్యకర్తలతో సమావేశమైన ముక్క సాయి వికాస్ రెడ్డి



**ఓబులవారిపల్లి మన జనప్రగతి జూలై 23:-**రైల్వే కోడూరు నియోజకవర్గంలోని రామ్ నగర్ చెందిన విజయమ్మ పెద్దకర్మకు హాజరై వారి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి ఆ తర్వాత టిడిపి కార్యకర్తలతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. బొప్పాయి సిండికేట్ వ్యాపారం రైతులకు గిట్టుబాటు ధరలు అందించాలని దాదాపు టన్ను 20వేల రూపాయలు ధర పలికే విధంగా నాయకులు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం చర్చించి అన్ని విధాల రైతులకు లాభాపేక్ష ఉండేలా పంటకు గిట్టుబాటు ధరలు అందే విధంగా ప్రతి ఒక్కరు సామరస్యంగా వ్యాపారస్తులతో మాట్లాడి రేటును కేటాయించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైవీయూ పీజీ డిప్లొమో సర్టిఫికెట్ కోర్సులలో నేరుగా ప్రవేశాలు



**కడప మన జనప్రగతి జులై 23:-**యోగివేమన విశ్వ విద్యాలయం "జర్నలిజం, లలితకళల విభాగాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమో కోర్సులలో ప్రవేశానికి నిన్నటి రోజు నుండి ప్రవేశాలు కల్పించనున్నట్లు విశ్వవిద్యాలయ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మీషన్స్ సంచాలకులు ఆచార్య టి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. జర్నలిజం శాఖ ఆధ్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమో ఇన్ పబ్లిక్ రిలేషన్స్ (పి జి డి పి ఆర్),పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ తెలుగు జర్నలిజం (పి.జి.డి.టి.జె), ఫైన్ ఆర్ట్స్ శాఖ అద్వర్యంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ థియేటర్ ఆర్ట్స్ (పి.జి.డి.టి.ఎ) కోర్సులకు ప్రవేశాల ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆగష్టు 7వ తేదీ లోపు వైవీయులోని డైరెక్ట రేట్ అఫ్ అడ్మిషన్స్ లో సంప్రదించాలని సూచించారు. విశ్వవిద్యాలయం అందించే కూచిపూడి, కర్నాటిక్ మ్యూజిక్,కీబోర్డు సర్టిఫికెట్ కోర్సులలోనూ ప్రవేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మనజనప్రగతి

24- 07 - 2026

# బీటెక్ రవి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే...

### పదవులు సొంత కుటుంబానికే, టీడీపీ కేడర్ అసంతృప్తి

### అక్రమ దందాలు ప్రజల ఇబ్బందులు

### కాంట్రాక్టుల్లో భారీగా కమిషన్లు

### వైఎస్సార్‌సీపీ నాయకుల ధ్వజం



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 23:** తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో బీటెక్ రవి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయని వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైనా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో ప్రజల చేత ఎన్నుకోబడి గెలవాలని,అలా కాకుండా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని,డిఐజి స్థాయి అధికారి అండతో అక్రమాలకు పాల్పడతామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.జెడ్పీ ఎన్నికల్లో మాదిరిగా మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ అక్రమాలు చేయాలని చూస్తే ధీటుగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.వైఎస్ కుటుంబం ప్రజలకు ఎన్నో మంచి పనులు చేసిందని, ప్రజల అండదండలు ఎప్పుడూ తమకే ఉన్నాయని,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులనూ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.పులివెందుల నియోజకవర్గవ్యాప్తంగా ప్రతి మండలంలో అక్రమ సంపాదనతో కోట్లు దండుకుని,ఇప్పుడు కార్యకర్తల ముందు బీటెక్ రవి మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారన్నారు.పదవులన్నీ సొంత కుటుంబానికే తీసుకుంటూ కార్యకర్తలకు వట్టి మాటలు చెబుతుండటంతో స్వయంగా టీడీపీ కేడరే పెదవి విరుస్తోందన్నారు.ల్యాండ్, శాండ్,వైన్,మైన్ తప్ప బీటెక్ రవి కుటుంబానికి వేరే వ్యాపకం లేదని ఆరోపించారు.ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న వ్యతిరేకత,గతంలో జగన్ మోహన్ రెడ్డి అందించిన మంచి పాలనను చూసి ప్రజలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలుస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.సింహాద్రిపురం మండల పరిధిలో జూదాలు,కల్తీ మద్యం విక్రయాల ద్వారా నెలనెలా కోట్లు సంపాదిస్తున్నారని,దీనికి అలవాటు పడిన బాధితులు ఇంట్లోని బంగారు ఆభరణాల నుంచి రైతుల మోటార్ కేబుళ్ల వరకు దొంగతనాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.చక్రాయపేట మండలంలో అక్రమ ఇసుక తవ్వకాల కారణంగా ఇద్దరు పసికందులు మృత్యువాత పడ్డారని,రోజూ బెంగళూరుకు ఇసుక తరలిస్తూ సంపాదించిన కోట్ల రూపాయలను కుటుంబ సభ్యులు పంచుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు.వేముల,వేంపల్లి లో రాత్రికి రాత్రే వందల కోట్ల విలువైన బైరేటిస్,ముగ్గురాయిని అక్రమంగా తరలించి కోట్లు స్వాహా చేశారని ఆరోపించారు.యుసిఐఎల్ రోడ్డు పనులు,గ్రీన్ ఫీల్డ్ హైవే, గాలిమరలు,అదానీ ప్లాంట్, విద్యుత్ పనుల్లో బీటెక్ రవి కుటుంబం కోట్ల రూపాయల కమిషన్లు తీసుకున్నదని ఆరోపించారు.ఇన్ని వందల కోట్లు దండుకుని,ఇప్పుడు కార్యకర్తలను మభ్యపెట్టేలా మున్సిపాలిటీ గెలిచాక పవర్ వస్తుంది,అప్పుడు న్యాయం చేస్తాం అని చెప్పడం సిగ్గుచేటని,రవి ఊసరవెల్లి రాజకీయాలపై టీడీపీ కార్యకర్తలే అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు.జెడ్పీ ఎన్నికల్లో పులివెందుల ఓట్లను దోచుకున్నట్లు మున్సిపల్ ఎన్నికల్లో సాగనివ్వమని,ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు.ఈ సమావేశంలో పులివెందుల పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప,రాష్ట్ర నూర్ బాషా అధ్యక్షులు రసూల్, వేముల మండల కన్వీనర్ సాంబశివ రెడ్డి,సింహాద్రిపురం మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, పులివెందుల మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ హాఫీజ్,పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్,రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి మరియు ఇతర వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఐటీఐ రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ఆగస్టు 3లోగా ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలి
- ఆగస్టు 6న కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ప్రిన్సిపల్ సూచన




**తొండూరు మన జనప్రగతి జూలై 23:**–మండల పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 202627 విద్యా సంవత్సరానికి తొలి విడత ప్రవేశాల అనంతరం మిగిలిన సీట్ల భర్తీ కోసం రెండో విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపల్ వై. వెంకట్‌రెడ్డి బుధవారం తెలిపారు.అర్హులైన అభ్యర్థులు iti.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసిన వారు ఆగస్టు 3లోపు ఒరిజినల్ విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు,కుల ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు వచ్చి ధ్రువపత్రాల పరిశీలన (వెరిఫికేషన్) చేయించుకోవాలని తెలిపారు.అనంతరం ఆగస్టు 6న నిర్వహించే కౌన్సిలింగ్‌కు తప్పనిసరిగా హాజరై ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.

# రాష్ట్ర స్థాయి హాకీలో పులివెందుల క్రీడాకారుల రజత పతకం



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 23:** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జూలై 19 నుంచి 22 వరకు జరిగిన 16వ జూనియర్ పురుషుల రాష్ట్ర హాకీ ఛాంపియన్‌షిప్‌లో కడప జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన పులివెందుల క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించారు.ఖేలో ఇండియా హాకీ సెంటర్ (పులివెందుల) కోచ్ ఈ.రవికుమార్ క్రీడాకారుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు.కడప జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గౌస్ విజేతలను,కోచ్‌లను ప్రత్యేకంగా అభినందించారు.పులివెందుల హాకీ చరిత్రలో ఈ విజయం ఓ ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందని,భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఆకాంక్షించారు.

# మహిళా ఉద్యోగి పట్ల వేధింపులు

### ఆపై దుర్భాసులు ఆడిన ప్రధాన అధికారి

### ఆత్మహత్య శరణ్యం అంటున్న మహిళ




**ఓబులవారిపల్లి మన జనప్రగతి జూలై 23:**– ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏపీఎండిసి పరిధిలో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగ పట్ల అక్కడ పనిచేస్తున్న ప్రధాన అధికారి దుర్భాషలాడుతూ వేధింపులకు గురి చేస్తున్నట్లు ఆ మహిళ ఉద్యోగిని ఆరోపించారు ఇటీవల కొందరు చేసిన తప్పుడు ప్రచారంతో.ఆ అధికారి ఆవేశానికి గురై మహిళను 10 మందిలో దుర్భాషలాడుతూ నియంత్రి చూస్తానని నీకు శాశ్వతంగా ఉద్యోగం లేకుండా చేస్తానంటూ బెదిరిస్తూ అవమానపరిచారని ఆ మహిళ బోరున విలపించారు నాకు ఆత్మహత్యా శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఏవైనా చిన్న పొరపాట్లు ఉంటే. సర్ది చెప్పాల్సింది పోయి కొంతమంది తప్పుడు ప్రచారం చేయడం కొంతమందికి వత్తాసు పలకడం ఆ అధికారికి పరిపాటిగా మారిందని కొంతమంది ఆరోపించారు. పురుషులు పని చేసే కాటాల కాడ ఉద్యోగం చేయమని ఆర్డర్ పాస్ చేశారని అక్కడ పనిచేయడానికి నిరాకరించడంతో నాపై లేనిపోని సృష్టిస్తూ కొంతమంది ఉద్యోగులు చెప్పిన విధంగా నన్ను విధులు పట్ల వేధిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు గతంలో కూడా కొన్నిసార్లు కొంతమంది అధికారులు మహిళలను వేధించారన్నారు కొంతమంది అధికారులకు నాయకులకు వత్తాసు పలుకుతూ...కొంతమందిని వేధిస్తున్నట్లు తెలిపారు ఇకపై ఇలాంటి సంఘటన పునరావతం కాకుండా జాగ్రత్త పడాలని రాజకీయ నాయకులు ఒత్తిడి చేస్తున్న ఆ అధికారి తీరు మాత్రం మారలేదని వాపోయారు ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని మహిళలు పట్ల వేధింపులు లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు మహిళా నాయకులు కార్మిక నాయకులు కోరుతున్నారు

# పులివెందుల ప్రధాన రహదారులలో విస్తృత వాహనాల తనిఖీలు

### - నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: ట్రాఫిక్ సీఐ ప్రసాద్ రావు





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 23:**పులివెందుల పట్టణ పరిధిలోని ప్రధాన రహదారులు మరియు రహదారి కూడళ్లలో గురువారం ట్రాఫిక్ సీఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు.పట్టణంలోని పూలంగల సర్కిల్,వైఎస్ఆర్ సర్కిల్,రింగ్ రోడ్డు మరియు కదరి రోడ్డు తదితర ముఖ్య ప్రాంతాలలో సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టి,రాకపోకలు సాగిస్తున్న వాహనాల పత్రాలను నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలను క్రమబద్ధీకరించడానికి మరియు రహదారి ప్రమాదాలను అరికట్టడానికి ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.ద్విచక్ర వాహనాలు,కార్లు,ఆటోలు మరియు ఇతర రవాణా వాహనాలకు సంబంధించిన లైసెన్స్,ఆర్సీ,ఇన్సూరెన్స్ మరియు పొల్యూషన్ సర్టిఫికెట్లను తనిఖీ చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించడంతో పాటు కౌన్సెలింగ్ ఇచ్చారు.మైనర్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్ మరియు అతివేగంతో వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని, తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని స్పష్టం చేశారు.సైలెన్సర్లు మార్చి శబ్ద కాలుష్యం కలిగించే వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి,అటువంటి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.ట్రాఫిక్ నిబంధనలు ప్రతీ ఒక్కరూ పాటించి,పోలీసు వ్యవస్థకు సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై,హెడ్ కానిస్టేబుళ్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై చేయాలి

### - మండల వ్యవసాయ అధికారి,సాయికుమార్



**బొమ్మనహల్ మన జనప్రగతి జూలై 23:**–ప్రస్తుత ఖరీఫ్2026 సీజన్‌లో ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, మరియు తుంగభద్ర ప్రాజెక్టుకు ఆశించడం స్థాయిలో నీరు చేరడం లేదని మండల వ్యవసాయ శాఖ అధికారి సాయికుమార్ తెలియజేశారు, ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. ముఖ్యంగా వరి మొక్కజొన్న మిరప వంటి పంటలను సాగు చేసే రైతులు కాలువ నీటిపై ఆధారపడకుండా స్వల్పకాలిక అరుతడి పంటలైన జొన్నలు కొర్రలు సజ్జలు పెసర మరియు అనుప పంటలను రైతులు సాగు చేయాలని సాధారణంగా పండించే పంటలకు బదులుగా నీటి లభ్యత మరియు నేల ప్రభావం ఆధారంగా వేరే వాణిజ్య పంటలను సాగు చేయడం ద్వారా నేల సారవంతం పెరిగి భూగర్భ జలాలు కూడా వృద్ధి చెందుతాయి అన్నారు ముఖ్యంగా వరి సాగు చేసే రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో 90 రోజులలో కోతకు వచ్చే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయవలసిందిగా మండల వ్యవసాయ అధికారి రైతులకు విజ్ఞప్తి చేశారు,అదేవిధంగా పంట ఇన్సూరెన్స్ నమోదు చేయడానికి జూలై 31 చివరి తేదీ అని వర్షాభావ పరిస్థితులు ఏర్పడినందువలన రైతులందరూ పంట ప్రీమియంను మీ సేవ కేంద్రాలలో నమోదు ప్రీమియం చేయించి లబ్ధి పొందాలన్నారు.వరి పంటకు చివరి తేదీ 15:8:2026 ఈ యొక్క అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని,మండల ఏఓ సాయికుమార్ తెలియజేశారు.ఎకరాకు రైతుల నుంచి చెల్లించవలసిన ప్రీమియం మొత్తం వివరాలు ఒక్క ఎకరాకు..కంది,ఆముదానికి రూ.80,వరికి రూ.164,జొన్నకు రూ.84,మొక్క జొన్నకు రూ.132, మిరపకు రూ.576,పత్తికి రూ.1,140,వేరుశెనగకు రూ.640,దాని మ్మకు రూ.3,750, బత్తాయికి రూ.2,750, టమోటాకు రూ.1,600 చొప్పున పంట బీమా ప్రీమియం చెల్లించుకోవాలి,అదేవిధంగా ఒక్క ఎకరాకు ఎంత మొత్తం భీమా వర్తించవచ్చు అంటే..కంది 20 వేలు,వరి 41 వేలు,జొన్న 21 వేలు,మొక్కజొన్న 33 వేలు, ఆముదం 20 వేలు,మిరప 90 వేలు,పత్తి 38 వేలు,వేరుశెనగ 32 వేలు, దానిమ్మ 75 వేలు, బత్తాయి 55 వేలు,టమోటా 32 వేలు, వర్తిస్తుందని,మండల వ్యసాయాధికారి సాయికుమార్ తెలియజేశారు.

# న్యాయ సేవాధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఉచిత న్యాయ సహాయం ద్వారా కేసుల పరిష్కారం



**ఆదోని మన జనప్రగతి జూలై 23:**– న్యాయవాదులను ఏర్పాటు చేసుకునే ఆర్థిక స్తోమత లేని సామాన్యులు న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సహాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి సూచించారు.గురువారం ఆదోని సబ్‌జైలును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీల రికార్డులు, వారు అనుభవిస్తున్న శిక్షల వివరాలు, జైలులో అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలపై అధికారులను, ఖైదీలను అడిగి తెలుసుకున్నారు.న్యాయ సహాయం అవసరమైన వారు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదిస్తే ఉచితంగా న్యాయవాదుల సేవలు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అర్చన, జైలు అధికారి నజీర్ అహ్మద్, జైలు విజిటింగ్ లాయర్, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వాహన తనిఖీలు..నిబంధనలు ఉల్లంఘించి వారికి ఈ-చలాన్లు

### - ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై ఘన మద్దిలేటి సూచన



**తొండూరు మన జనప్రగతి జూలై 23:**–కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు,పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ పర్యవేక్షణలో తొండూరు పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. తొండూరు పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్సై ఘన మద్దిలేటి ఆధ్వర్యంలో సిబ్బంది ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలతో పాటు ఇతర వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించి ఈ–చలాన్లు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై ఘన మద్దిలేటి మాట్లాడుతూ...వాహనదారుల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174